ఈనాడు
వరంగల్
రూరల్
మంగళవారం 2 జనవరి 2018 16 పేజీలు

నూతన ఉత్సాహం



హన్మకొండలోని వేయిస్తంభాల గుడిలో..

మరిన్ని చిత్రాలు 11లో..

కొత్త సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు వాకిళ్లను రంగవల్లులతో అందంగా అలంకరించారు. యువతీయువకులు కేకులను కోసి సందడిగా గడిపారు. ఆలయాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.



ఈనాడు, వరంగల్, ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే

ఎంజీఎం దవాఖానాకు చేయాలి చికిత్స!

కొత్త సంవత్సరంలోనైనా పెద్దాసుపత్రిపై దృష్టి పెట్టరూ!

మొత్తం పడకలు	1000
పనిచేస్తున్న వైద్యులు	300
ఓపీ విభాగాలు	24
రోజూ ఓపీకి వచ్చే వారి సంఖ్య	3000 (సుమారు)

ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా..వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రి దుస్థితి మారడం లేదు. ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న ఈ వైద్యశాలలో అనేక సమస్యలు తిష్ఠవేసుకు కూర్చున్నాయి. సరిపడా సిబ్బంది లేకపోవడం, పరికరాల కొరత, అభివృద్ధి కమిటీ సమావేశాలు క్రమంగా జరగకపోవడం, సూపర్ స్పెషాలిటీ సేవలు పేరుకే ఉండడం, ఉన్న వైద్యులు పూర్తిస్థాయిలో పని చేయకపోవడం, వేళ్లూనుకున్న అవినీతి ఇలా.. అడుగడుగునా ఇబ్బందులే దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలో కొత్త సంవత్సరంలోనైనా పెద్ద దవాఖానాకు అత్యవసర చికిత్స చేయాలి. అన్ని విభాగాలను ప్రక్షాళన చేస్తేనే పేద రోగులకు సరైన వైద్యం అందుతుంది.

వేధిస్తున్న వైద్యుల కొరత

అన్ని విభాగాల్లో కలిసి 300 మందికి పైగా వైద్యులు సేవలు అందిస్తున్నారు. మరో 70 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గతేడాది కొత్త పోస్టులు మంజూరైనా ఇంకా నియామకం జరగలేదు. వైద్యులే కాకుండా సాంకేతిక సిబ్బంది కొరత విపరీతంగా ఉంది. ఫలితంగా వైద్య పరీక్షలు ఆలస్యమవుతున్నాయి. రోగుల రద్దీకి తగ్గట్టు పరికరాలు లేకపోవడంతో నివేదికలు రావడానికి రోజుల కొద్దీ వేచిచూడాల్సిన

మిగతా 2లో...

తప్పించుకుంటున్నారు!

వైద్యుల్లో కొందరు విధులపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రతి విభాగంలో యూనిట్ల వారీగా విధులు నిర్వర్తించాలి. ఉదాహరణకు.. మంగళవారం మూడో యూనిట్ వైద్యులు ఉదయం 9 నుంచి మరుసటి రోజు ఉదయం 9 వరకు విధులు ఉండాలి. ఇందులో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉంటారు. రాత్రి ఒకరు వంతుల వారీగా పెట్టుకుని సేవలందించాలి. ఇవేమీ పాటించకుండా డాక్టర్లు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉండి జారుకుంటున్నారు. రాత్రి విధుల్లో జూనియర్ డాక్టర్లే ఉంటున్నారు.

ఆరంభం బాగుంది!

మొదటి రోజు ఉచిత విద్యుత్తు సరఫరా విజయవంతం

ఈనాడు, వరంగల్



కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా ప్రారంభమైంది. మొదటి రోజు వరంగల్ సర్కిల్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎన్పీడీసీఎల్ అధికారులు చెప్పారు. గతేడాది నవంబరులో ప్రయోగాత్మకంగా కొద్ది రోజులు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందజేశారు. అప్పుడు క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలను గుర్తించి అవి పునరావృతం కాకుండా చూసుకున్నారు. ఆటోస్టార్టర్లు తొలగించాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా వాటిని తీసేస్తున్నారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా జరిపితే తమ బావులు అడుగంటుతాయని పలువురు అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు జిల్లాల్లో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2018

వివరాలు 3లో..

ఒక్క క్లిక్‌తో..!

- సమస్యల పరిష్కారానికి కొత్త యాప్
- పరకాల సిటిజన్ బడ్డీ ప్రారంభం

పరకాల, న్యూస్‌టుడే

నల్లా పైపులైన్లకు లీకేజీలు... నిండిన మురుగు కాల్వలు... పనిచేయని వీధి దీపాలు.. ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకోవడం... పన్నుల చెల్లింపులు... అర్జీలు పెట్టుకోవడం లాంటి సమస్యలకు సంబంధించి ఫొటోలతో సహా పంపవచ్చు. కేవలం ఒక్క క్లిక్‌తోనే అధికారులకు అవి చేరుతాయి. 24 గంటల్లోనే పరిష్కారమవుతాయి. ఇక ఎలాంటి పనులైనా పైరవీలు అనే మాటలకు తావుండదు. కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా 'పరకాల సిటిజన్ బడ్డీ' యాప్‌ను ఏర్పాటు చేశారు. వాస్తవంగా ఈ యాప్ గత నెలలోనే పనిచేయాల్సి ఉంది. పట్టణంలో ఉన్న పలు సమస్యల కారణంగా జాప్యమైంది. వారం రోజుల నుంచే మొదలైంది.



సిటిజన్ బడ్డీ యాప్



పరకాల నగర పంచాయతీ కార్యాలయం

యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటేనే సేవలు...

స్మార్ట్‌ఫోన్‌లో ప్లే స్టోర్‌లోకి వెళ్లి parakala citizen buddy యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. దాని ద్వారా నగర పంచాయతీ సేవలను పొందవచ్చు. ఇందులో పరకాల పట్టణ ప్రాధాన్యం, పారిశ్రామిక అభివృద్ధి, మండల విశిష్ఠత, ప్రజాప్రతినిధులు, అధికారుల వివరాలతో మొత్తం 12 అంశాలను క్రోడీకరించనున్నారు.

వెంటనే స్పందన..!

అర్జీదారుల ఫిర్యాదులను నగర పంచాయతీ అధికారులు ఒకే రోజులో పరిష్కరించి సమాచారాన్ని తెలియజేస్తారు. సంబంధిత సిబ్బంది స్పందించకుంటే కమిషనర్ చర్యలు తీసుకుని సమాధానాన్ని పంపిస్తారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది చరవాణి నెంబర్లు, వివరాలను యాప్‌లో ఉంచారు. ఇక మీడియా

మిగతా 2లో...

ఎంజీఎం దవాఖానాకు చేయాలి చికిత్స!



ఎంజీఎంలోని రోగుల వార్డు



పరీక్షల కోసం వేచిచూస్తున్న రోగులు

(మొదటిపేజీ తరువాయి)

దుస్థితి నెలకొంది.

పేరుకే సూపర్‌స్పెషాలిటీ

2005లో సూపర్‌స్పెషాలిటీ విభాగాలకు అనుమతి వచ్చింది. ఇందులో కార్డియాలజీ, న్యూరో, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, ఎండోక్రైనాలజీ తదితర విభాగాలు ఉన్నాయి. హృద్రోగ వైద్యుడు, న్యూరోసర్జన్, యూరాలజిస్ట్ ఒక్కొక్కరే ఉన్నారు. ప్లాస్టిక్ సర్జన్ లేక ఏళ్లు గడుస్తోంది. ఇలా పేరుకే సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిగా ఉంది. మళ్లీ రోగులు ప్రైవేటును ఆశ్రయించక తప్పడం లేదు.

పరికరాలూ అంతంతే

పరికరాల కొరత తీవ్రంగా ఉండడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. స్ట్రెచర్ల దగ్గర్నుంచి మొదలెడితే సెలైన్ స్టాండుల వరకు కొరత ఉండడంతో కష్టాలు తప్పడం లేదు. కొన్ని సందర్భాల్లో అటెండెంట్లే రోగులను ఎత్తుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కృత్రిమ శ్వాస అందించడానికి వెంటిలేటర్లు తగిన స్థాయిలో లేకపోవడంతో అటెండెంట్లే అంబుబ్యాగ్‌ను ఒత్తుతూ శ్వాస అందిస్తున్నారు.

సగం మందికే..

ప్రభుత్వ రక్త నిధిని నమ్ముకుని వచ్చే వాళ్లు రోజూ పెద్ద సంఖ్యలో వెనుదిరగాల్సి వస్తోంది. ఎవరికీ ఉచితంగా లభ్యం కావడం లేదు. అత్యవసరం ఉన్నా, బదులుగా ఇస్తేనే దొరుకుతోంది. ఎంజీఎం దవాఖానాలో రోజుకు కనీసం 60 మంది రుధిరం కోసం బారులు తీరుతున్నారు. వీరిలో కేవలం 30 మందికి మాత్రమే అందించగలుగుతున్నారు. అదీ బదులు విధానంలోనే. మిగతా వారు బయటికి పరుగులు పెడుతున్నారు.

ఓపీ సమయం పెంచాలి

ఇక్కడ 24 ఓపీ విభాగాలు పనిచేస్తున్నాయి. అన్నీ రోజూ కిక్కిరిసి ఉంటాయి. ఒక్కో చోట వందలాది మంది రోగులు ఉంటున్నారు. గంటలపాటు వరుసలో నిల్చొంటున్నారు. కొన్ని విభాగాల్లో ఓపీలో రద్దీ మరీ ఎక్కువగా ఉంటుండడంతో టికెట్లు దొరకడం లేదు. ఉదయం 8 గంటల నుంచి టికెట్లు ఇస్తున్నారు. ఒంటి గంట వరకు వైద్యులు చూస్తున్నారు. నిత్యం పెద్ద సంఖ్యలో రోగులు అవస్థలు పడుతున్నందున ఓపీ సమయం మరింత పెరిగేలా చొరవ తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది.



పరీక్షలు చేయించుకోవడానికి వేచి చూస్తున్న ప్రజలు



బ్లడ్‌బ్యాంకు

అగ్ని పరీక్షే!

ఈసీజీ తీయించుకోవాలంటే గంటల కొద్దీ నిల్చోవాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రక్త, ఎక్స్‌రే, ఇతర పరీక్షలు, సీటీ, ఎంఆర్‌ఐ తదితర స్కాన్‌లు చేయించుకోవడం గగనంగా మారుతోంది. పలుకుబడి ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తుండడంతో సామాన్యులు ఇక్కట్లపాలవుతున్నారు.

ఏవీ సమావేశాలు?

ఆసుపత్రిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రతి మూడు నెలలకోసారి కలెక్టర్ అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరగాలి. వీటిపై దృష్టిపెట్టడం లేదు. వేలాది మంది రోగులు వచ్చే ఈ వైద్యశాలలో అనేక సమస్యలు ఉన్నందున ఎప్పటికప్పుడు అధికారులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు కూర్చుని చర్చిస్తే అన్నింటికీ పరిష్కారం లభిస్తుంది.

నియామకాలు జరుగుతున్నాయి

– డాక్టర్ రమేశ్, పర్యవేక్షకుడు, ఎంజీఎం ఆసుపత్రి.

వైద్యుల నియామకాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది కొరత ఉండదని భావిస్తున్నాం. సూపర్ స్పెషాలిటీ సేవలు అందేలా చూస్తాం. ఇక పరికరాల కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది. అన్ని విభాగాలపై శ్రద్ధ పెడుతున్నాం. ఇప్పటికే పీడియాట్రిక్ విభాగంలో మంచి ఫలితాలు వస్తున్నాయి.

ఒక్క క్లిక్‌తో..!

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా ఇచ్చే సమాచారాన్నీ ఎప్పటికప్పుడు క్రోడీకరిస్తారు.

త్వరితగతిన పరిష్కారమవుతాయి: అట్ల సతీశ్, యాప్ బాధ్యుడు, నగర పంచాయతీ, పరకాల

సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి యాప్ దోహద పడుతుంది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించి యాప్ గురించి వివరించాం. ఇంకా ప్రజల్లో అవగాహన పెరగాల్సి ఉంది. ఇప్పటి వరకు 20 సమస్యలు వచ్చాయి. వాటిలో 14 సమస్యలు పరిష్కారమయ్యాయి. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అర్జీదారులకు ఫొటోతో సహా సమాధానం పంపిస్తాం.

సద్వినియోగం చేసుకోవాలి: జోనా, నగర పంచాయతీ కమిషనర్, పరకాల

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి వీలుగా స్వచ్ఛ సర్వేక్షణ్ కింద యాప్‌ను రూపొందించారు. వారం రోజుల నుంచే ఈ యాప్ పనిచేస్తుంది. సమస్యలను యాప్ ద్వారా మా దృష్టికి తేవాలి. అర్జీదారులు సమస్యకు సంబంధించిన ఫొటో, దరఖాస్తు వివరాలను విధిగా పేర్కొనాలి.

ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ఆధునికీకరణ

- రూ.400 కోట్లు కేటాయింపు
- 9న పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి హరీశ్‌రావు

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువకు మహర్దశ పట్టింది. ఆధునికీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు గాను రూ. 400 కోట్లు కేటాయించింది. ప్రధాన కాలువను నిర్మించినప్పటి నుంచి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడం ఇది రెండోసారి. పదేళ్ల క్రితం చేసిన పనుల్లో నాణ్యత కొరవడింది. సంవత్సరం తిరగక ముందే చేసిన పనులన్నీ దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో సర్కారు మళ్లీ బాగు చేయాలని సంకల్పించింది. 9న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు వరంల్ నగర సమీపంలోని చింతగట్టు క్యాంపు వద్ద పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సారెస్పీ కన్‌స్ట్రక్షన్ ఎస్‌ఈ ఎస్‌ఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.



జిల్లాలోని ఎస్సారెస్పీ ప్రధాన కాలువ

ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి

జయశంకర్ జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయ కూలీలుగా పనిచేసిన భూమిలోనే యజమానులుగా మారిన మీరు కష్టపడి పంటలు పండించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కలెక్టర్ ఆకునూరి మురళి అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా భూములు పొందిన లబ్ధిదారుల సమావేశం సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. గణపురం మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల 36 ఎకరాల భూమిని లాటరీ పద్ధతి ద్వారా అర్హులైన 12 మందిని ఎంపిక చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలు ఏకంగా ఒకేసారి 3 ఎకరాల సాగుభూమికి యజమానులుగా కావడం అనేది సాధారణమైన విషయం కాదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ బృహత్తరమైన అవకాశాన్ని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామయ్య, సెక్షన్ అధికారి వెంకట్‌రెడ్డి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

సభాపతి సిరికొండ మధుసూదనాచారి



కళాజాత వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న స్పీకర్, కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రదర్శన ఇవ్వాలని సభాపతి సిరికొండ మధుసూదనాచారి కళాకారులకు సూచించారు. మంగళవారం నుంచి జిల్లాలోని మండలాలల్లో నిర్వహించబోయే కళాజాత బృందాల వాహనాలను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మురళితో కలిసి స్పీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ విషయంలో ఇతర జిల్లాలతో పోల్చిచూస్తే మన జిల్లా చాలా వెనుకంజలో ఉందన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత జిల్లాగా మన జిల్లాను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి సరిపడా నిధులిస్తుంది కాబట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా కళాకారులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో మార్పు అనేది కళా ప్రదర్శనల ద్వారా వస్తుందన్నారు. రానున్న రెండు, మూడు నెలల్లో జిల్లాను బహిరంగ మలమూత్ర విసర్జన రహిత జిల్లాగా మార్చడానికి కృషిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ మురళి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మన జిల్లాలో మరుగుదొడ్లను నిర్మించుకొనుటకు ముందే రూ.12 వేల చొప్పున గ్రామాలకు పంపిణీ చేయడం జరిగిందని, వారం రోజులపాటు ప్రత్యేకంగా శిక్షణ పొందిన కళాబృందాలు మండలాలకు వెళ్లి కళాప్రదర్శనలిస్తారని అన్నారు. కళాకారులు పల్లెసుద్దులు, జాతకం, పిట్టల దొర, అత్తాకోడళ్ల సంవాదం తదితర కళారూపాలను ప్రదర్శించడానికి అవసరమైన వాహనాలు, దుస్తులు అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి, ఆర్డీవో వీరబ్రహ్మాచారి, డీపీఆర్‌వో రవికుమార్, ఎంపీడీవోలు, ఓడీఎఫ్ విభాగం అధికారులు సోమానాయక్, చంద్రశేఖర్, రహీమున్నీసా, కళ్యాణ్ పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ 2018

■ గ్రేటర్‌తో సహా ఐదు పురపాలక సంస్థలకు పరీక్ష

■ 4, 5 తేదీల్లో కేంద్ర బృందం రాక

■ మేల్కొంటేనే మార్కులు

ఈనాడు డిజిటల్, మహబూబాబాద్, న్యూస్‌టుడే, కార్పొరేషన్

భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. స్వచ్ఛత నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏటా కొత్త కొత్త కార్యక్రమాలతో ముందుకెళ్తోంది. దేశ వ్యాప్తంగా పట్టణాల మధ్య పోటీ కోసం స్వచ్ఛ సర్వేక్షణ్‌ను ప్రారంభించింది. 2015లో తొలిసారి పోటీ జరిగింది. 2016లో 74 నగరాలు, 2017లో 500 పట్టణాలు పోటీ పడగా.. 2018లో 4041 పట్టణాలకు స్వచ్ఛత పోటీ పెట్టింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సూచనతో స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టరేట్ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీ నిబంధనల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌తో పాటు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి పురపాలికలతో పాటు నర్సంపేట, పరకాల నగర పంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పోటీకి సిద్ధమవుతున్నాయి.

ఈసారి స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పోటీ కఠినతరమైంది. మైనస్ మార్కులు పెట్టారు. స్వచ్ఛ భారత్ మిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం స్వచ్ఛత కార్యక్రమాలుండాలి. లేని పక్షంలో మైనస్ మార్కులు వేస్తారు. నాలుగు పద్ధతుల్లో పరిశీలన ఉంటుంది.

గతంలో మూడుసార్లు వరంగల్ మహానగరంలో పోటీలో ఉంది. ఈసారి ఐదు పట్టణాలను చేర్చారు. ఈనెల 4, 5 తేదీల్లో దిల్లీ నుంచి స్వచ్ఛభారత్ బృందం నర్సంపేట, పరకాల పట్టణాల్లో పర్యటిస్తుంది. మరో విడతలో మిగిలిన పట్టణాలను సందర్శిస్తుంది. జనవరి 17, 18 తేదీల్లో వరంగల్ మహా నగరానికి వస్తుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో మెరుగైన ర్యాంకు సాధించేందుకు వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆధునిక విధానాలకు శ్రీకారం చుట్టింది. తొలిసారి పోటీలో ఉన్న ఐదు పురపాలక సంస్థలు, నగర పంచాయతీలు తమదైన పద్ధతుల్లో స్వచ్ఛత వైపు అడుగులెస్తున్నాయి. పాలక వర్గాలు, కమిషనర్లకు సవాల్‌గా మారింది.

ముందంజలో ఉండాలి

పురపాలికల్లో పరిశుభ్రతను పెంచడానికి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని చేపట్టింది. పరిశుభ్రత విషయంలో నగరాలు, పట్టణాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా పారిశుద్ధ్యానికి సంబంధించిన వివిధ భాగాల్లో మార్కులను కేటాయించి ర్యాంకులను ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా జనగామ, భూపాలపల్లి, నర్సంపేట, పరకాల, మహబూబాబాద్ పట్టణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి వెళ్లి వచ్చారు. వారు అక్కడ నేర్చుకున్న అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు, మున్సిపల్, నగరపంచాయతీ అధికారులు, సిబ్బందితో పాటు మహిళ సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులందరూ సమష్టిగా కలిసినడిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ పోటీల్లో ముందు ఉండవచ్చు.

మార్కుల కేటాయింపు ఇలా..

స్వచ్ఛతపై కేంద్ర బృందం పరిశీలనకు వస్తుంది. 24 అంశాల్లో పరిశీలన చేస్తారు. ఈ పోటీల్లో 4000 మార్కులను కేటాయించారు. ఇందులో కనీసం 1400 మార్కులు సాధించాలి. బృందం సభ్యులు వీధులన్నీ తిరిగి పరిశుభ్రతపై ప్రజలతో మాట్లాడుతారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని 35 శాతం మార్కులు కేటాయిస్తారు. మిగతా మార్కులను వివిధ అంశాల్లోని స్వచ్ఛత నిర్వహణపై ఇస్తారు.


డాక్యుమెంటేషన్: మొదట పట్టణానికి సంబంధించిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల అమలకు సంబంధించి డాక్యుమెంటేషన్ రూపొందించాలి.

క్షేత్రస్థాయి పరిశీలన: నగరపాలిక, పురపాలక సంస్థలు సమర్పించిన డాక్యుమెంటేషన్ వివరాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయో లేదా పరిశీలన చేస్తారు. లేకపోతే మైనస్ మార్కులు ఇస్తారు.

తనిఖీలు: దిల్లీ నుంచి వచ్చే స్వచ్ఛ భారత్ బృందం సభ్యులు పట్టణాల్లో తనిఖీలు నిర్వహిస్తారు. రైల్వే, బస్‌స్టేషన్లు, పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన రహదారులు, పార్కులు, కూరగాయలు, మాంసం, వ్యవసాయ మార్కెట్లను పరిశీలిస్తారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండానే తనిఖీలు చేస్తారు.

సిటిజన్ ఫీడ్ బ్యాక్: ఇంటింటా చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరు చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో చెత్త ఖననం, శానిటేషన్ పనితీరు, 1969 టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు.

● జనాభా ● విస్తీర్ణం (చ.కి.మీ) ● వార్డులు



	జనాభా	విస్తీర్ణం (చ.కి.మీ)	వార్డులు
గ్రేటర్ వరంగల్	9 లక్షలు	406	58
మహబూబాబాద్	52,813	26	28
భూపాలపల్లి	59,758	43	20
పరకాల	30,127	16	20
జనగామ	52,394	17	28
నర్సంపేట	30,963	24	20











కేయూ హ్యాండ్‌బాల్ మహిళా జట్టు ప్రకటన



జట్టుతో పాణి, రమేష్

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: ఇంటర్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయం జట్టును కేయూ క్రీడా మండలి కార్యదర్శి డాక్టర్ గాదె పాణి ప్రకటించారు. జట్టును ఆయన సోమవారం క్యాంపస్‌లోని క్రీడా మైదానంలో అభినందించారు. అనంతరం జట్టు వివరాలను వెల్లడించారు. ఈనెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయంలో పోటీలు జరుగుతాయని వివరించారు. వరంగల్‌లోని సీకేఎం డిగ్రీ కళాశాల వ్యాయామ సంచాలకులు బి.రమేష్ జట్టు కోచ్‌కమ్ మేనేజర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు.

జట్టు సభ్యులు: ఏ.సంధ్యారాణి (కేయూ వ్యాయామ కళాశాల వరంగల్), ఏ.వసంత (ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ఖమ్మం), ఏ.శ్రీలక్ష్మి (క్రీస్తు జ్యోతి డిగ్రీ కళాశాల, ఖమ్మం), వై.అర్చన (కేయూ వ్యాయామ కళాశాల, ఖమ్మం), డి.ప్రతిమ (వాగ్దేవి డిగ్రీ కళాశాల, వరంగల్), సీహెచ్.నీరజ (కేయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, వరంగల్), వి.శిరీషా (సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల, కొత్తగూడం), బి.శ్రీలత (శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నర్సంపేట), ఎం.సౌజన్య (రుద్రమదేవి మహిళా డిగ్రీ కళాశాల, నర్సంపేట), ఎన్.స్నేహ, ఏ.నైమిషిత, ఎస్.సుమనశ్రీ (కిట్స్ వరంగల్), కె.సువర్ణ (సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల, భూపాలపల్లి), బి.మాధవి, ఎల్.అనుషా, ఏ.సంధ్య (న్యూసైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల హంటర్‌రోడ్, హన్మకొండ)లు జట్టులో ఉన్నారు.

నేటి నుంచి ఎంసీఏ పరీక్షలు

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం రెగ్యులర్ విధానం ద్వారా నిర్వహిస్తున్న ఎంసీఏ విద్యార్థులకు ఈనెల 2వ తేదీ నుంచి ప్రాంభమవుతాయని కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.మహేందర్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మూడో సంవత్సరం ప్రథమ సెమిస్టర్ విద్యార్థులకు ఈ పరీక్షలు ఉంటాయని వివరించారు. రెగ్యులర్, గతంలో ఉత్తీర్ణులు కాలేకపోయిన వారితో పాటు మార్కుల్లో ప్రగతి కోరుకునే వారు కూడా పరీక్షలకు హాజరుకావచ్చునని తెలిపారు. ఈనెల 2, 4, 6, 9, 11 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సంబంధిత కళాశాలల నుంచి హాల్‌టికెట్లను పొందవచ్చునని మహేందర్‌రెడ్డి చెప్పారు.

5 నుంచి కేయూ పీజీ పరీక్షలు

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం వారు రెగ్యులర్ విధానం కింద అందిస్తున్న పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రథమ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 5వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.మహేందర్‌రెడ్డి, అదనపు అధికారి ఆచార్య వి.రామచంద్రంలు ప్రకటనలో తెలిపారు. ఎంటీఎం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంహెచ్‌ఆర్ఎం, ఏంసీజే, ఎంఎల్ఐఎస్సీలతో పాటుగా ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీలలోని అన్ని కోర్సుల్లో పరీక్షలు జరుగుతాయని వివరించారు. కేయూ పరిధిలోని అన్ని పీజీ కళాశాలల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 5, 8, 10, 12, 16, 18 తేదీల్లో పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఫీజులు చెల్లించిన విద్యార్థులు తమ సంబంధిత కళాశాలల నుంచి హాల్‌టికెట్లను పొందవచ్చునని అధికారులు స్పష్టం చేశారు.

ఫిబ్రవరిలో గ్రామీణ విద్యాసదస్సులు

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నేత రాములు



మాట్లాడుతున్న రాములు

బాలసముద్రం, న్యూస్‌టుడే : ఫిబ్రవరిలో గ్రామీణ విద్యా సదస్సులు నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.రాములు పేర్కొన్నారు. సోమవారం లష్కర్‌బజార్‌లోని అభ్యసనోన్నత పాఠశాలలో నిర్వహించిన అర్బన్, రూరల్ జిల్లాల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన అమలు చేయడం, పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించడం, తదితర అంశాల సాధన కోసం గ్రామీణ స్థాయిలో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యలో అసమానతలు తొలగించడానికి విద్యాకమిషన్‌ను నియమించాలన్నారు. పదో పీఆర్‌సీకి అనుగుణంగా కేజీబీవీ, మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులకు వేతనాలు పెంచాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ నియమాల సంక్షోభాన్ని పరిష్కరించాలని తెలిపారు. పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని చెప్పారు. సమావేశంలో సోమశేఖర్, సదానంద్, రాజు, విద్యాదేవి, అన్నాదేవి, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, రవీందర్‌రాజు, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

పరకాల

ఆసుపత్రి సమాచారం

పరకాల, న్యూస్‌టుడే: పరకాల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ ఉంటుంది. డ్యూటీ డాక్టర్‌గా ఎల్. గోపి వ్యవహరించనున్నారు. అందుబాటులో ఉండే మిగిలిన డాక్టర్లు: ఎ.రాజేందర్ రెడ్డి,(పిల్లల డాక్టర్), రాధిక, అన్నపూర్ణ, సంధ్య, ఆశాదేవి (స్త్రీల వైద్య నిపుణులు), కె.జగన్నాథరావు(దంత వైద్య నిపుణులు), పీపీ యూనిట్ డాక్టర్లు: బి.ప్రభుదాస్, అనూష, ధీరజ్(మత్తు డాక్టర్లు), గౌతమ్, ప్రసన్నకుమార్(పిల్లల వైద్య నిపుణులు) ఉంటారు.

గ్యాస్ సరఫరా

పరకాల, న్యూస్‌టుడే: పరకాల పట్టణంలోని ఆర్‌ఆర్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం 14 గ్రామాల్లో గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయనున్నారు. గత నెల 31లోపు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు చేరవేస్తామని ఏజెన్సీ సూపర్‌వైజర్ సత్యం తెలిపారు.

తెరపై ఈనాడు

పరకాల, న్యూస్‌టుడే:

జయ డీలక్స్: **మిడిల్ క్లాస్ అబ్బాయ్**

కాకతీయ: **2 కంట్రీస్**

పెద్ద చెరువు తైబందీ ఖరారు

కాల్వలకు జాడలేని మరమ్మతులు

న్యూస్‌టుడే, పరకాల

పరకాల పట్టణంలోని పెద్ద చెరువు తైబందీని ఖరారు చేశారు. 120 ఎకరాల్లో వరి పంట సాగుకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. రెండు రోజుల కిందట చెరువు నీటిని విడుదల చేయగా వరి నారు మడులకు తరలించే పనిలో రైతులున్నారు. కాల్వలు సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నిజాం కాలంలో నిర్మించిన పెద్ద చెరువు కింద వాస్తవంగా 1,080 ఎకరాల ఆయకట్టు ఉండగా కొన్నేళ్ల నుంచి సాగు భూమి కాస్తా నివాస భూమిగా మారిపోతోంది. ఆ రకంగా ఆయకట్టు 800 ఎకరాలకు చేరింది. హన్మకొండ రోడ్డులో ఉన్న ఆ చెరువు వల్ల పరకాలతోపాటు కామారెడ్డిపల్లి, అలియాబాద్, పోచారం, రాజిపేట గ్రామాల రైతులకు సాగు నీటికి ఉపయోగపడుతుంది. ప్రతి వేసవిలో పరకాల పట్టణంలో నీటి కొరతను అధిగమించడానికి వినియోగిస్తున్నారు. ఎస్సారెస్పీ జలాలను చెరువులోకి మళ్లించి అనంతరం అవసరాన్ని బట్టి కాల్వల ద్వారా పట్టణ శివారులోని చలివాగు చెక్‌డ్యాంలోకి మళ్లిస్తుంటారు. అక్కడి పంపుహౌస్‌లోని విద్యుత్తు మోటార్ల ద్వారా పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద చెరువు మత్తడి, కాల్వలు దెబ్బతిన్నాయి. ఏళ్ల నుంచి వాటి మరమ్మతుకు నిధులు కేటాయించలేదు. ఖరీఫ్‌లో 700 ఎకరాలకుపైగా ఆయకట్టులో వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలను పండించారు. ప్రస్తుతం చెరువులో 11 అడుగుల నీరు ఉండగా 5 అడుగుల వరకు ఉండే నీటిని పట్టణ ప్రజల తాగునీటి కోసం వినియోగిస్తారు. ఇప్పుడు సాగు నీటికి విడుదలైన నీరు కాల్వల ద్వారా సక్రమంగా పారేందుకు రైతులు డబ్బు పోగుచేసుకుని మరమ్మతులు చేసుకున్నారు. ఎకరానికి రూ. 300 చొప్పున వసూలు చేసుకుని జేసీబీ ద్వారా మరమ్మతులు చేయడంతో నీరు నేరుగా పంట పొలాలకు వెళుతోంది. శాశ్వత పరిష్కారం కింద కాల్వలకు లైనింగ్‌చేసి మత్తడి, తూములకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేసినట్లయితే ఖరీఫ్, రబీలో రెండు పంటలకు సరిపడా నీరు అందే అవకాశాలున్నాయి. పాలకులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం రైతులకు శాపంగా మారింది.



కాల్వ ద్వారా వెళ్తున్న చెరువు నీరు



పరకాల పెద్ద చెరువు తూము నుంచి విడుదల చేసిన నీరు

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి:

పడిదల వెంకటేశ్వర్‌రావు, రైతు, పరకాల



పరకాల పెద్దచెరువులో సమృద్ధిగా నీరు ఉన్నట్లయితే రెండు పంటలు పండుతాయి. వేసవిలో ఎస్సారెస్పీ జలాలను నింపుతుంటారు. గత ఏడాది ఆ జలాలు వస్తాయని చెప్పారు. కానీ కాల్వలు అధ్వానంగా ఉండటంతో అందరం కలిసి చందాలు వేసుకున్నాం. రూ.40 వేలతో జేసీబీ ద్వారా నీరు సులువుగా వచ్చేలా మరమ్మతులు చేయించాం. తీరా ఎస్సారెస్పీ జలాలు రాకపోవడంతో రబీలో ఆశించిన స్థాయిలో పంటలను పండించలేకపోయాం. ఈ వేసవిలో సాగు నీటితోపాటు పరకాల పట్టణంలో తాగునీటి కష్టాలు రాకుండా ఉండేలా ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలి.

కాల్వలకు మరమ్మతులు చేయాలి:

మిరుపాల బాపురావు, రైతు, పరకాల



పెద్ద చెరువు నీటిపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తున్నాం. కానీ చెరువు కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. నీరు వచ్చే పరిస్థితులు లేకపోవడంతో ఇటీవలనే తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నాం. ఎకరానికి రూ. 300 చొప్పున వసూలుచేసి పనులకు వినియోగించాం. కాల్వలతోపాటు మత్తడి, తూములు దెబ్బతిన్నాయి. చెరువులో కూడా పూడిక మట్టి ఎక్కువగా ఉంది. చెరువు అభివృద్ధి కోసం మిషన్ కాకతీయ పథకం కింద నిధులు మంజూరు చేయాలి. పాలకులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పెద్ద చెరువును పట్టించుకోవాలి.

‘అవినీతికి పాల్పడుతున్న కార్మికశాఖ అధికారులు’

కొమ్మాల(గీసుకొండ), న్యూస్‌టుడే: కార్మిక శాఖ అధికారులు అవినీతికి పాల్పడుతూ డబ్బులు ఇస్తేనే కేసులు పరిష్కరిస్తున్నారని లేదంటే వారి గురించే పట్టించుకోవడంలేదని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.బ్రహ్మాచారి ఆరోపించారు. గీసుకొండ మండలం కొమ్మాలలో సోమవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మాచారి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు చనిపోయినా లేదా ప్రమాదంలో గాయాలపాలైనా వారికి ఆర్థిక సహాయం అందించడంలో అధికారులు బాగా అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరి అవినీతిపై గత నెల 18న గ్రీవెన్ సెల్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అవినీతి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొమ్మాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు చిలువేరు రమేష్ ఇటీవల ప్రమాదంలో మృతిచెందగా ఆయనకు రూ. 6.30 లక్షలు మంజూరుకాగా చెక్‌ను ఆయన భార్యయైన కరుణకు బ్రహ్మాచారి అందజేశారు. అలాగే డేగల సది, బి వీరయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి భార్యలైన సమ్మక్క, హేమలతలకు ఒక్కొక్కరికి కార్మికశాఖ తరఫున వచ్చిన రూ. 80 వేలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం మండల అధ్యక్షుడు మొగిళి, గ్రామ కార్యదర్శి తగరపు అశోక్, బసికే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తలపిస్తున్న కళాశాల పరిసరాలు



జూనియర్ కళాశాల ముందు పేరుకుపోయిన చెత్త

సంగెం, న్యూస్‌టుడే: పరిశుభ్రతకు ఆలవాలంగా ఉండాల్సిన కళాశాల ప్రాంగణ పరిసర ప్రాంతాలు పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా డంపింగ్ యార్డును తలపిస్తోంది. కళాశాల ప్రహరీకి సంగెం-వరంగల్ ప్రధాన దారికి మధ్య చెత్త వ్యర్థాలు వేయడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. కళాశాలకు వచ్చే విద్యార్థులు వచ్చే దారిలో చెత్త ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల సమీపంలో నివాసముంటున్న ప్రజలు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా అధికారులుగానీ, సిబ్బంది గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ‘న్యూస్‌టుడే’ ముందు వాపోయారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తను తొలగించి విద్యార్థులకు, స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

సంగెం, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కందగట్ల నరహరి అన్నారు. 1 నుంచి ఉచిత విద్యుత్తును ప్రారంభించిన నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలో రైతులు, తెరాస నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే ధర్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నరహరి మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ, రైతులు పండించే పంటలకు పెట్టుబడిగా ఎకరాకు రూ. 8 వేలు, రైతుల ధాన్యం నిల్వ చేసుకోవడానికి గిడ్డంగుల నిర్మాణం, సకాలంలో ఎరువుల కొరత లేకుండా అందించడం వంటి అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలను చేపట్టి రైతును రాజును చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం సర్పంచి వాసం సాంబయ్య, కుంటపల్లి ఎంపీటీసీ సభ్యుడు పొన్నాల నర్సయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ కోడరి సదయ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు సుధాకర్, రమేష్, కిష్టయ్య, బుచ్చిరెడ్డి, శ్రీను, స్వామి, కొర్నేలు, కుమారస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనుల్లో విఫలం

తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచారి

పరకాల, న్యూస్‌టుడే: పరకాలలోని దామెర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చే పనులను పూర్తి చేయించడంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విఫలమయ్యారని తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్నోజు శ్రీనివాసాచారి ఆరోపించారు. ఆదివారం ఆయనతోపాటు తెదేపా బృందం సభ్యులు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి విలేకర్లతో మాట్లాడుతూ దామెర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా నిర్మించి ఆధునికీకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఆ మేరకు పనులు చేపట్టగా అవికాస్తా అసంపూర్తిగా మిగిలాయని, రెండేళ్లు కావొస్తున్నా పూర్తి చేయించడం లేదన్నారు. పనుల పేర రూ. కోట్లు మంజూరు చేయిస్తూ దండుకుంటున్నారే తప్ప ఎక్కడా జరగడం లేదన్నారు. దామెర చెరువుకు సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకోగా కబ్జాదారుల చెర నుంచి విడిపించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట రవీందర్, కార్యదర్శి కె.బంగారు బాబు, కార్యాలయ కార్యదర్శి సారంగపాణి, పట్టణ అధ్యక్షుడు కె.రాజేశ్వర్‌రావు, ఆయా మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



పరకాలలో అసంపూర్తి పనులను చూపిస్తున్న శ్రీనివాసాచారి

గాయపడ్డ వారికి పరామర్శ

పరకాల, న్యూస్‌టుడే: దాడిలో గాయపడిన వారిని సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి పరామర్శించారు. పరకాల మండలంలోని నడికూడలో జరిగిన దాడిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మొర్రి కుమారస్వామి, శ్రీనివాస్, జగన్‌లు గాయపడ్డారు. స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు ఎన్.క్రిష్టయ్య, పి.రమేశ్, నాయకులు రాజిరెడ్డి, రాంమ్మూర్తి, సాంబశివుడు, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అనంతారం(గీసుకొండ) న్యూస్‌టుడే: అనంతారం గ్రామంలో సోమవారం భాజాపా గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు మరియపుడి రోషయ్య తల్లి రాజకుమారి అనారోగ్యంతో మృతిచెందారు. భాజపా పరకాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెసరు విజయచందర్‌రెడ్డి రోషయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ జిల్లా నాయకులు ప్రవీణ్, ప్రసాద్, మండల అధ్యక్షుడు జాన్‌విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఓదార్పు

శాయంపేట, న్యూస్‌టుడే: కొప్పుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పిట్టల నర్సయ్య కుటుంబాన్ని సోమవారం తెరాస నేత గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. ఆర్థికసాయం అందజేశారు. మైలారం గ్రామంలో నాలికె చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఆర్థికసాయం చేశారు.

పరకాల

18 మందిపై కేసులు

పరకాల, న్యూస్‌టుడే: పట్టణంలో రెండు రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 18 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంతరెడ్డి తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు జరిగిన తనిఖీల్లో 16 మంది, సోమవారం జరిగిన తనిఖీల్లో మరో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

వాడ వాడలా కొత్త సంవత్సర సంబరాలు

పరకాల, న్యూస్‌టుడే: పట్టణంలో నూతన సంవత్సర సంబరాలను వాడ వాడలా జరిపారు. ఆదివారం అర్ధరాత్రి కాగానే కేక్‌లను కోసి కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. సోమవారం తెల్లవారు జాము నుంచే కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతులు, మహిళలు రంగు రంగుల ముగ్గులు వేశారు. ప్రధాన రోడ్లతోపాటు పుర వీధులన్నీ ముగ్గులతో నిండుకున్నాయి. నగర పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కౌన్సిలర్లు పి.సంతోష్, సీహెచ్.దేవేందర్, ఎ.దశరథం, ఎం.సంపత్‌కుమార్ కేక్‌ను కోశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు పి.భగవాన్‌రెడ్డి, ఎ.కుమారస్వామి, కె.శ్రీనివాస్, జయపాల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు కేక్‌ను కోసి వేడుకలను చేసుకున్నారు. నగర పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, జర్నలిస్టులు శ్రీనివాస్, బాబ్జి, ఎం.రమేశ్, రమేశ్‌బాబు, రాజ్‌కుమార్, తిరుపతి, శ్రావణ్, రాజేశ్, జితేందర్, వేణుగోపాల్, రాజేందర్, విజేందర్ పాల్గొన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్నోజు శ్రీనివాసాచారి స్థానిక ఏసీపీ సుధీంద్రను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట రవీందర్, పట్టణ అధ్యక్షుడు కె.రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


పరకాలలో కేక్‌ను కోస్తున్న కౌన్సిలర్లు


పరకాలలో కుంకుమేశ్వరస్వామి ఆలయంలో పూజలకు హాజరైన భక్తులు

ఆకట్టుకున్న పద్మావతి ముగ్గు

పరకాల, న్యూస్‌టుడే: పట్టణంలో సోమవారం ఉదయం యెల్లెంకి శోభారాణి వేసిన పద్మావతి ముగ్గు అందరినీ ఆకట్టుకుంది. సమాజంలో మహిళలు, యువతులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల పత్రికల క్లిప్పింగులను ఆ ముగ్గులపై ఉంచారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ పద్మావతి అనేది ఒక రాణి ఆత్మ గౌరవమని, కానీ మన కళ్ల ముందు నిత్యం ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయన్నారు. వాటికే ప్రాధాన్యం ఉండాలని ఆ ముగ్గు వేసినట్లు తెలిపారు. పద్మావతి ముగ్గును నగర పంచాయతీ ఛైర్మన్ ఎం.రాజభద్రయ్య, కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షుడు బి.సారంగపాణి, ఆర్యవైశ్యులు వీరేశ్‌బాబు, వీందర్, సుధాకర్ తదితరులు తిలకించి శోభారాణిని అభినందించారు.



పరకాలలో ఆకట్టుకున్న పద్మావతి ముగ్గు

గీసుకొండ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరానికి మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేకులను కోశారు. ఉదయం అందంగా ముగ్గులను వేశారు. ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించుకున్నారు.



ఇళ్ల ముందు అందంగా వేసిన ముగ్గులు

డీబీటీ అమ్మకాలను ప్రారంభించిన ఎంపీపీ


అమ్మకాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సులోచన

పరకాల, న్యూస్‌టుడే: ఆధార్ కార్డు ద్వారా రైతులకు ఎరువుల అమ్మకాల(డీబీటీ) కార్యక్రమాన్ని సోమవారం పరకాలలో ఎంపీపీ ఎన్.సులోచన ప్రారంభించారు. స్థానిక ఓ దుకాణంలో పీవోఎస్ యంత్రం ద్వారా ఆధార్ కార్డుతో ఎరువుల అమ్మకాలను చేపట్టగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏవో ఎ.నాగరాజు మాట్లాడుతూ రైతులు పీవోఎస్ యంత్రాలతోనే ఎరువులను పొందాలని సూచించారు. వ్యాపారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎరువుల డీలర్లు జి.వెంకటేశ్వర్లు, ఎం.పాపిరెడ్డి, జి.రవీందర్, శివాజీ, లక్ష్మణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం వెళ్లి మృతి

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన గంగుల రమణయ్య సోమవారం పింఛన్ తీసుకోవడానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందాడు. రమణయ్య గత కొంత కాలంగా అనారోగ్యంగా ఉంటున్నాడు. సోమవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయంలో పింఛన్ కోసం వెళ్లగా రద్దీ ఉండటంతో వేచి ఉన్నాడు. తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి రోడ్డు పక్కన ఉన్న మురుగుకాలువలో పడ్డాడు. స్థానికులు గమనించి బయటకు తీయగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.


రమణయ్య(పాత చిత్రం)

ఇంటింటికీ విరాళాల సేకరణ

పరకాల, న్యూస్‌టుడే: ఇంటింటికి బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) కార్యక్రమం కోసం సోమవారం పరకాలలో ఆ పార్టీ నాయకులు విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చెబుతున్న బంగారు తెలంగాణ అనేది ఒక బూటకమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఏకమై బహుజన తెలంగాణ సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పుర వీధుల్లో విరాళాలను సేకరించారు. కార్యక్రమంలో మండల కమిటీ బాధ్యుడు శనిగరపు రజనీకాంత్, నాయకులు ధనుంజయ, బి.రజనీకాంత్, అశోక్, రాజు, ప్రశాంత్, రాహుల్, వెంకటేశ్, భాను తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న బీఎస్పీ నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల, న్యూస్‌టుడే: పద్మశాలి వంశవృక్షం 2018 క్యాలెండర్‌ను పరకాలలో సోమవారం పోపా నాయకులు ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా పద్మశాలి ట్రస్ట్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పోపా అధ్యక్షుడు డాక్టర్ పి.రాజేశ్వరప్రసాద్, ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు చెనుమల్ల ఉప్పలయ్యలు క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. గత సంవత్సరం కన్నా ఎక్కువగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవేందర్, సంతోష్, నాయకులు డాక్టర్ కాశయ్య, వెంకటేశ్వర్లు, వినయ్‌కుమార్, అశోక్, దయాకర్, సుధ, నిరంజన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

రేగొండ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో రేగొండ మండలానికి అదనపు నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గడిచిన మూడేళ్ల కంటే ఈ సంవత్సరం మండలాన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు ఉమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్‌ను కోసి కార్యకర్తలకు స్వయంగా తినిపించారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు, నేతలు భిక్షపతి, బుచ్చిరెడ్డి, శ్రీధర్‌గౌడ్, తిరుపతిగౌడ్, రమేశ్‌గౌడ్, మనోహర్‌రావు, పరశురాములు, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్,ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: మేదరమెట్ల, ముల్కలపల్లి గ్రామాలకు 40 చొప్పున రెండు పడక గదుల ఇళ్లు మంజూరయ్యాయి. ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలకు సోమవారం స్పీకర్ మధుసూదనాచారి శంకుస్థాపన చేశారు. సర్పంచులు సుదీర్, చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు, ఎంపీపీ నల్లభీం విజయ లక్ష్మీ, రైతుకమిటీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ నరహరి బక్కిరెడ్డి, ఎంపిటీసీ సభ్యురాలు లక్ష్మీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పాస్ యంత్రాలతో ఎరువుల విక్రయాలు


శాయంపేటలో విక్రయాలను ప్రారంభిస్తున్న ఏవో

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఈ పాస్ యంత్రాలతో ఎరువుల విక్రయాలను సోమవారం ఏవో మాధవి ప్రారంభించారు. సాయి ఫర్టిలైజర్ గోదాంలో రైతులకు ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకుని వచ్చి ఎరువులను కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఇవ్వరని తెలిపారు. దుకాణదారులు ఈ పాస్ యంత్రాల ద్వారా కాకుండా నేరుగా విక్రయాలు సాగిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలి

మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకట రమణారెడ్డి

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్లు కొంత మంది తెరాస కార్యకర్తలకే మంజూరు చేస్తున్నారని, కలెక్టర్ ఇళ్ల మంజూరు పారదర్శకంగా చేపట్టాలని, అర్హులకే ఇళ్లు కేటాయించాలని మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లిలోని ఇందిరా భవన్‌లో పీసీసీ సభ్యుడు చల్లూరి సమ్మయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేయటం కాదు, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటిస్తే మేలు జరుగుతుందన్నారు. 24 గంటల విద్యుత్తు సరఫరాకు సరిపోయే విధంగా విద్యుత్తు కేంద్రాలను కాంగ్రెస్ హయాంలోనే నిర్మించినట్లు తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించటంలో అధికార పార్టీ నాయకులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే పంటకు గిట్టుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ మధుసూదనాచారి పల్లెల్లో ప్రగతి నిద్ర, మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో కూడా నిద్ర చేస్తున్నారని, ప్రగతి నిద్ర చేస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. పల్లె నిద్రలు చేయకుండా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గండ్ర జ్యోతి, వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ మల్లారెడ్డి, భూపాలపల్లి, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, సాగర్, రాజేశ్వర్‌రావు, నాయకులు సమ్మయ్య, రవీందర్‌రెడ్డి, హరిబాబు, హరీష్‌రెడ్డి, దేవన్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మల సన్నిధిలో భక్తజనం





మేడారం, న్యూస్‌టుడే: మేడారం మహాజాతర సమయం ఆసన్నమవుతోంది. అమ్మలను దర్శించుకునేందుకు భక్తజనం తరలొస్తున్నారు. నూతన సంవత్సరం వేళ తల్లుల ఆశీస్సులు పొందడానికి సోమవారం వివిధ ప్రాంతాల నుంచి మేడారానికి వచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేశారు. తలనీలాలు సమర్పించారు. గద్దెల వద్దకు వచ్చి ఎత్తుబెల్లం, ఒడిబియ్యం, పూలు పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మేడారం పరిసరాల్లోని చెట్లు, అతిథిగృహాల్లో విడిది చేసి రోజంతా ఆటపాటలతో గడిపారు.





వెలుగులు విరజిమ్ముతాయి



హైమాస్ట్ దీపాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

దేవతల గద్దెల చుట్టూ హైమాస్ట్ దీపాలు

మేడారం, న్యూస్‌టుడే: సమ్మక్క,సారలమ్మ దేవతల గద్దె వద్ద హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. జాతర సమీపిస్తుండటం, భక్తుల రాక పెరగుతుండటంపై దృష్టి సారించిన దేవాదాయశాఖ అధికారులు ఆలయం చుట్టూ విద్యుత్తు వెలుగులు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. వెలుగులు విరజిమ్మేలా పది ప్రదేశాల్లో హైమాస్ట్ దీపాలు పెట్టారు. ఒక్కో ప్రదేశంలో 16 చొప్పున 160 దీపాలు ఏర్పాటు చేశారు.

పారిశుద్ధ్య పనులు షురూ

మేడారం, న్యూస్‌టుడే: మేడారంలో సోమవారం పారిశుద్ధ్య పనులను పంచాయతీ అధికారులు ప్రారంభించారు. స్థానిక పంచాయతీ అధికారి సుభాన్‌తో పాటు నార్లాపురం, ఏటూరునాగారం, మంగపేట, కాటారం, మహదేవ్‌పూర్ పంచాయతీల కార్యదర్శులు రాజు, భాస్కర్, చిరంజీవి, షక్రీ ఖాన్, రామకృష్ణ పర్యవేక్షణలో 45 మంది కూలీలు నిత్యం చెత్తను తొలగించనున్నారు. సోమవారం ఉదయం ఆలయం, అతిథిగృహాలు, ఆ తర్వాత హరితహోటల్, మధ్యాహ్నం శివరాంసాగర్ చెరువు, జంపన్నవాగు, స్నానఘట్టాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్నానఘట్టాలను కడిగి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కూలీలు సేకరించిన చెత్త, వృథా మాంసాన్ని ట్రాక్టర్లలో డంపింగ్‌యార్డుకు తరలించారు. చెత్తను వేసేందుకు అక్కడక్కడ మినీ డంపింగ్‌యార్డులను ఏర్పాటు చేశారు. ఐదు ట్రై సైకిళ్ల, ట్రాక్టర్లు అందుబాటులో ఉంచారు.



విలువలతో కూడిన విద్యను నేర్పించండి..

భూపాలపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో ఎక్కువగా పేద విద్యార్థులే చదువుకుంటారని, వారికి మెరుగైన వసతులతో కూడిన భవనాలను ఏకకాలంలో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని, ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పిలుపునిచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల విద్యాలయంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడులకను విద్యార్థులతో కలిసి స్పీకర్ నిర్వహించారు. అక్కడే బస చేసిన ఆయన సోమవారం తెల్లవారు జామున 5.30 గంటలకు నిద్రలేచి, జాతీయ రహదారిపై వాకింగ్ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తాము చదువుకున్న రోజుల్లో గ్రామాల్లో ప్రభుత్వ బడులు లేవు, బడులున్న గ్రామాల్లో చదువులు చెప్పే వారు లేరన్నారు. తల్లిదండ్రులకు కూడా అప్పట్లో పిల్లలను చదివించాలనే ఆలోచన ఉండేది కాదన్నారు. అప్పటికి ఇప్పటికి పరిస్థితులు మారాయని, లక్షలాది మంది తల్లిదండ్రులు వారి పిల్లలను బాగా చదివించాలనే తపనతో ఉన్నారన్నారు. అందుకే సీఎం కేసీఆర్ ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతోనే వందలాది గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విద్యాలయాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం భోజనం పెడుతున్నారని చెప్పారు. ఇతర సౌకర్యాలు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రిన్సిపల్ సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు అనిల్, భాస్కర్, తెరాస నాయకులు సాంభమూర్తి, ఖాలీద్, ప్రతాప్‌రెడ్డి, బండారు రవి, రమేష్, జోగుల సమ్మయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మంపేట(దుగ్గొండి), న్యూస్‌టుడే: అవినీతికి పైరవీలకు తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా, ప్రజలకందే విధంగా పల్లె ప్రగతి యాత్రను రాష్ట్రంలోనే అత్యంత ఆదర్శవంతమైన కార్యక్రమంగా తీర్చిదిద్దుతానని పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణ తండా, తిమ్మంపేట, మహమ్మదాపురం, మల్లంపల్లి, చలపర్తి గ్రామాల్లో పల్లె ప్రగతి ప్రగతి కార్యక్రమంలో భాగంగా సోమవారం పల్లె బాట కార్యక్రమం నిర్వహించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తాను చేపట్టిన పల్లె ప్రగతి యాత్ర చేపట్టి 11వ రోజుకు చేరిందని 34 గ్రామ



కోలాటాలతో పెద్ది సుదర్శన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

పంచాయతీల్లో పర్యటించామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పల్లెప్రగతి యాత్ర తోడ్పడుతుందన్నారు. తిమ్మంపేట గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి, నారాయణతండా బంజారా భవన నిర్మాణాలకు వాటర్‌ట్యాంకు నిర్మాణ పనులకు, అంతర్గత సీసీ రోడ్ల మరమ్మతులకు రూ.40 లక్షలు కేటాయించారు.

* మహమ్మదాపురంలో గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులకు గౌడ సంఘం భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎస్సీకాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రూ.40లక్షలు కేటాయించారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మొగిలి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత విద్యానిధిని ఏర్పాటు చేయాలి



రెడ్డి పరపతి, సంక్షేమ సంఘం డైరీలను ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

నర్సంపేట, న్యూస్‌టుడే: కులాల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకొని రిజర్వేషన్లు అమలు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి అన్నారు.. స్థానిక రెడ్డి వేడుకల మందిరంలో సోమవారం జరిగిన రెడ్డి పరపతి సంఘం, సంక్షేమ సంఘం విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో చాలా మంది ఆర్థికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డి సామాజిక వర్గంలోని పేద విద్యార్థులను ఆదుకొనేందుకు సభ్యులంతా కలిసి శాశ్వత విద్యానిధిని ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పేదలకు అందించాలని, ప్రతిభ ఆధారంగా ఉద్యోగావకాశాలను కల్పించాలని సమావేశం తీర్మానం చేసింది. అనంతరం రెడ్డి పరపతి, సంక్షేమ సంఘం డైరీలను, క్యాలెండర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఆసంఘం నాయకులు జగన్మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

నిప్పంటించుకొని యువకుడి ఆత్మహత్యాయత్నం

మహమ్మదాపురం(దుగ్గొండి), న్యూస్‌టుడే: మహమ్మదాపురం గ్రామానికి చెందిన మిట్టగడుపుల ప్రశాంత్ అనే యువకుడు తండ్రి మందలించాడనే కారణంతో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రామస్థులు, ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మిట్టగడుపుల ప్రశాంత్‌ను ఖాళీగా తిరగొద్దని తండ్రి మందలించాడు. తండ్రిని బెదిరించాలని కిరోసిన్ ఒంటిపై చల్లుకొని నిప్పంటించుకున్నాడు. మంటలు ఆర్పడానికి అందుబాటులో ఎవరూ లేక పోవడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గమనించి ప్రశాంత్‌ను 108 అంబులెన్స్ వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మిట్టపెల్లి ప్రశాంత్ వైద్యఖర్చుల నిమిత్తం పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ.పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

సేవా భావం పెంపొందించుకోవాలి

ఖానాపురం, న్యూస్‌టుడే: సమాజంలోని అసమానతలు తొలగడానికి సేవా భావం అలవరచుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం ఖానాపురంలోని గుడ్‌న్యూస్ చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలన్నారు. దాత శాఖమూరి హరిబాబు పంపిణీ చేసిన 35 మంది నిరుపేదలకు చీరలు, దుస్తులను అందజేశారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు సాగాలని తద్వారా సమాజంలోని అరమరికలు తొలుగుతాయన్నారు. చర్చి అభివృద్ధికి తనవంతు



చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రమేశ్, నరసింహా, పాస్టర్ మిల్టన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరిబాబు, లక్ష్మణ్, లాల్‌పాషా, ముస్తఫా, షకూర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

గిర్నిబావి(దుగ్గొండి), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పలువురు యువకులు స్వచ్ఛందంగా భాజపాలో చేరుతున్నట్లు వరంగల్ రూరల్ జిల్లా భాజపా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి అన్నారు. గిర్నిబావిలో పలువురు భాజపాలో చేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బూరుగు సుభాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేశ్, మండల కార్యదర్శి నవీన్, అన్నలింగన్న, కుమారస్వామి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు కృషి

జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: తరాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఆవరణలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో రూరల్ జిల్లా పీఆర్‌టీయూ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. దీనిని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత



పీఆర్‌టీయూ రూరల్ జిల్లా డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి, నాయకులు

పింఛన్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి మాట్లాడుతూ.. సర్వీస్ రూల్స్, పండిట్ అప్‌గ్రేడేషన్ జీవోలను విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వాటి అమలు కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. వారికి ఆరోగ్య కార్డులివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు శ్రీపాల్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సదానందం, వెంకన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, రామ్‌చంద్రం, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, సరిత, కుమారస్వామి, మధు, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్చక సమాఖ్య డైరీ ఆవిష్కరణ

బాలసముద్రం, న్యూస్‌టుడే : తెలంగాణ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలు వివరిస్తూ కేసీఆర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. 577 జీవో ప్రకారం 2015 పీఆర్‌సీ అనుసరిస్తూ అర్చక ఉద్యోగులకు వేతనాలు చెల్లించేలా దేవాదాయ శాఖను ఆదేశించాలని సీఎంను కోరామన్నారు. వెంటనే ధార్మిక పరిషత్ ఏర్పాటు చేసి దేవాదయ వ్యవస్థను కాపాడాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బి.రామశర్మ, జి.శ్రీనివాసాచార్యులు, రాజేశ్వర శర్మ, సంజీవరావు తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

క్రీడాపోటీలకు వెళ్లే విద్యార్థినికి ఆర్థికసాయం

ఖానాపురం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని మాద రచన అండర్ 19 లో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో ఈనెల 1 నుంచి 7 దాకా జరిగే పోటీలకు వెళుతుండటంతో ఖానాపురంనకు



రచనకు రవాణా ఖర్చులు అందిస్తున్న సనాథ్రిన్

చెందిన పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్న షేక్ సనాథ్రిన్ తన ఉపకార వేతనం నుంచి సోమవారం రచనకు రవాణా ఖర్చులకు నగదు అందజేసింది. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శేషాచారి, స్థానిక కాకతీయ మిత్రమండలి బాధ్యుడు అన్వర్‌పాషా తదితరులు అభినందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

'ఐక్య పోరాటాలతోనే ఉద్యోగాల సాధన'

మహబూబాబాద్, న్యూస్‌టుడే: ఉద్యోగాల నియామకాల్లో నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి ఉద్యోగాలను సాధించేందుకు ఐక్య పోరాటాల ద్వారానే ముందుకు వెళ్లాలని వామపక్ష యువజన, విద్యార్థి సంఘాల నేతలు అన్నారు. ఉద్యోగాల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర సోమవారం సాయంత్రం కొత్తగూడెం భద్రాద్రి జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లాకు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద బస్సు యాత్రకు స్వాగతం పలుకుతూ పట్టణంలో ఆయా సంఘాల నాయకులు ద్విచక్రవాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక నెహ్రూ చౌరాస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో పలు యువజన, విద్యార్థి సంఘాల రాష్ట్ర బాధ్యులు ప్రసంగించారు. పీడీ ఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాము, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విప్లవ్‌కుమార్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, టీవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.రమేశ్ మాట్లాడారు. రాష్ట్రం వస్తే లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాటమార్చి లక్ష ఉద్యోగాలు ఎలా ఇస్తారంటూ మొండిగా వాదిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాలు రాక నిరాశతో ఈ ఒక్క ఏడాదే 15 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఈ ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు పేర్కొన్నారు. శాంతి భద్రతల పేరిట కేవలం పోలీసు ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేస్తూ ఇతర ఉద్యోగ నియామకాల్లో అస్పష్ట విధానాలతో న్యాయస్థానానికి వెళ్లేందుకు అవకాశం కల్పిస్తూ ఉద్యోగ నియామకాలకు ప్రభుత్వమే అడ్డంకులు కల్పిస్తుందని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు, యువతకు నైపుణ్యాలను పెంచేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో అధ్యయన కేంద్రం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలను ఆదుకోవాలని, రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగభృతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శాంతికుమార్, రావుల రాజు, రజాక్, చందూలాల్, శ్రీనివాస్, కిరణ్, మధు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

దాసరిపల్లె(నర్సంపేట రూరల్), న్యూస్‌టుడే: తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు గాయాలపాలైన సంఘటన నర్సంపేట మండలం దాసరిపల్లె గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. ఘటన గురించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దాసరిపల్లె గ్రామానికి చెందిన వల్లాల జనార్దన్ కల్లు గీయడానికి సోమవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడగా తీవ్రగాయాలయ్యాయి. స్పందించిన తోటి గీత కార్మికులు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



కూరగాయలతో లాభాలు..!

పది గ్రామాల్లో ప్రత్యామ్నాయ సాగుతో నష్టాలు అధిగమించిన రైతులు

దుగ్గొండి, న్యూస్‌టుడే

తరచూ వాణిజ్య పంటలు సాగుచేస్తున్న రైతులు వాతావరణం అనుకూలించక, ఆశించిన దిగుబడులు రాక, గిట్టుబాటు ధరలు లేక బాగా నష్టపోయారు... కనీసం పెట్టుబడి కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయి... దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించారు... కూరగాయల పంటల సాగుతో నష్టాలు పూడ్చుకొని లాభాలు సాధిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలంలోని శివాజీనగర్ గ్రామస్థులు వివిధ రకాల కూరగాయల పంటలు టమాట, బీర, చిక్కుడు, సొర, కాకర, వంకాయ, కీరదోస, పచ్చిమిరప, బెండ, గోరుచిక్కుడు కూరగాయల పంటలను ఏడాది పొడవునా సాగు చేస్తున్నారు.. శివాజీనగర్‌లో ప్రతి రైతు తనకున్న వ్యవసాయ భూమిలో కొంత భాగాన్ని కూరగాయల సాగుకు కేటాయించారు. ఇంటి ఆవరణలో, పొలంగట్ల వెంట, పంట మార్పిడితో అంతర పంటలుగా వీలున్న ప్రతి అవకాశాన్ని కూరగాయల సాగుకు వినియోగిస్తూ లాభాల బాటలో పయనిస్తున్నారు. గ్రామంలో 125 రైతు కుటుంబాలు ఉండగా అందులో సగానికి పైగా రైతులు కూరగాయలే సాగు చేస్తున్నారు. ఒక్కో రైతు తన కున్న భూమిలో నాలుగు రకాల పంటలను ఎంచుకొని వాణిజ్య పంటల సాగులో వచ్చిన నష్టాలను పూడ్చుకున్నారు. ఈ ఏడాది పత్తిలో గులాబీరంగు పురుగు ఆశించి భారీగా నష్టం వాల్లింది. మొక్కజొన్న సాగు నిరాశజనకంగా మారడంతో ప్రతికూల పరిస్థితులను అధిగమించి కూరగాయల సాగుకు ఉపక్రమించారు.. ఇతర పంటల సాగు కంటే ప్రస్తుతం కూరగాయల సాగు లాభదాయకంగా ఉందని ఆయా గ్రామాల రైతులు చెబుతున్నారు. ప్రసుత పరిస్థితుల్లో తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో తక్కువ నీటితో పంట చేతికొచ్చే కూరగాయల సాగుతో ఒక్కో రైతు సీజన్‌లో రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో ఆదాయం గడిస్తున్నారు.

నష్టాలు పూడ్చుకున్నాం: మాలగాని రామారావు



ఒకే భూమిలో ప్రధాన పంట చేతికొచ్చిన అనంతరం మరో రెండు రకాల కూరగాయల పంటలను సాగు చేశాను. మొదట ప్రధాన పంట పత్తికి గులాబీ రంగు పురుగు ఆశించి పూర్తిగా దెబ్బతినడంతో దాన్ని తొలగించి వంకాయ, టమాట సాగు చేశాను. వంకాయ మొదటి కాపుకే రూ.10వేలు ఆదాయం వచ్చింది. వంకాయకు ఈ సీజన్‌లో మంచి ధర పలకడంతో పత్తిలో జరిగిన నష్టాన్ని కొంత మేర పూడ్చుకున్నాను. కూరగాయల పంటలు తక్కువ కాలంలో చేతికి వస్తున్నాయి. ప్రభుత్వం కూరగాయల పంటలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి గ్రామాల్లో రాయితీ కూరగాయల విత్తనాలు సరఫరా చేయాలి.

కొన్ని గ్రామాల్లో అంతర పంటలుగా

మొక్కజొన్నలో అంతరపంటగా చిక్కుడు, పత్తిలో అంతర పంటగా కాకర, చిక్కుడు, సొర, బీర తీగ జాతి పంటలు సాగు చేస్తున్నారు. దీంతో ప్రధాన పంటలో కోల్పోయిన నష్టాన్ని అంతర పంటగా సాగు చేసిన కూరగాయల పంటలతో పూడ్చుకుంటూ లాభాలు గడిస్తున్నారు. డివిజన్‌లోని పలు మండలాల్లో వాణిజ్య పంటల్లో వస్తున్న నష్టాలు అధిగమిస్తూ కరవును తరిమేస్తున్నారు. మండలంలోని తొగర్రాయి, రేఖంపల్లి, గిర్నిబావి, వెంకటాపురం, తిమ్మంపేట, స్వామిరావుపల్లి, చాపలబండ, మందపల్లి గ్రామాల్లోనూ రైతులు కూరగాయల పంటలను సాగుచేస్తున్నారు.

విస్తృతంగా అవగాహన కల్పించాలి: లడే దేవేంద్ర



గత నాలుగేళ్లుగా మొక్కజొన్నలో అంతర పంటగా చిక్కుడు సాగు చేస్తున్నాను. మొక్కజొన్న పంట ఎకరాకు పది క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది మక్కల్లో దిగుబడి తగ్గింది. ఆ నష్టాన్ని చిక్కుడులో పూడ్చుకున్నాను. ఇప్పటికే మొదటి కాపులోనే రూ.50వేల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది కూరగాయలకు మార్కెట్‌లో డిమాండ్ బాగుంది. పత్తి పంటలో పోయిన నష్టాన్ని పూడ్చుకొని లాభాల్లోకి వచ్చాం. కూరగాయల పంటలపై వ్యవసాయాధికారులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి.



శివాజీనగర్‌లో సాగు చేసిన వంకాయతోట

నాలుగెకరాల్లో.. నాలుగేళ్లుగా: బుస్సారి రామారావు



నాలుగేళ్లుగా.. నాకున్న నాలుగెకరాల్లో నాలుగు రకాల కూరగాయల పంటలు సాగు చేస్తున్నా. గతేడాది టమాట, బెండ సాగుచేశాను. కూరగాయల సాగుతో రూ.లక్ష దాకా ఆదాయం వచ్చింది. ఈ సీజన్‌లో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశాను. ఎకరా మొక్కజొన్నలో అంతర పంటగా చిక్కుడు, టమాట, పచ్చిమిరప, బీర సాగు చేశాను. ఇప్పటికే రూ.50 వేల ఆదాయం వచ్చింది. నాలుగు రకాల కూరగాయల పంటలను సాగు చేయడంతో ఒక పంటలో పోయిన నష్టాన్ని రెండో పంటలో పూడ్చుకునే అవకాశముంది. వాణిజ్య పంటల కంటే కూరగాయల సాగుతోనే ఎక్కువగా లాభాలు ఆర్జిస్తున్నాను. ఇతర పంటల కంటే కూరగాయల సాగు ఎంతో మేలైనది.

పేదరికాన్ని ఎదిరిస్తూ... పతకాలు సాధిస్తూ..!

జాతీయస్థాయి తైక్వాండో క్రీడలో రాణిస్తున్న అక్కా చెల్లెళ్లు

కేసముద్రం, న్యూస్‌టుడే

వారిది నిరుపేద కుటుంబం.. అమ్మా.. నాన్న.. కూలి పనికి వెళితేనే జీవనం గడుస్తోంది... వారికి ముగ్గురు సంతానం... వారంతా అమ్మాయిలే.. ఏదైన సాధించాలనే తపనతో పలు అవకాశాల కోసం ఎదురు చూశారు... అనుకోకుండా తైక్వాండో ద్వారా వారికి అవకాశం వచ్చింది.. సరదాగా ఏర్పడిన ఆసక్తి జాతీయస్థాయికి తీసుకెళ్లింది... తల్లిదండ్రుల కష్టాలు తలచుకొని మరింత కసితో సాధన చేశారు... ఏకాగ్రత, పట్టుదల, ఆత్మవిశ్వాసం, లక్ష్యంతో శిక్షకుల వద్ద మెలకువలు నేర్చుకున్నారు... పేదరికంలో జన్మించినా ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా జాతీయస్థాయిలో తైక్వాండోలో రాణిస్తున్న ముగ్గురు అక్కాచెల్లెళ్లపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం మండల రాములు, కమలమ్మ దంపతులకు నలుగురు కూమార్తెలు. పెద్ద కుమార్తె మండల సమత జన్మించిన అనంతరం ఒకే కాన్పులో ముగ్గురు కవల పిల్లలు పుట్టారు. ముగ్గురు అమ్మాయిలే కావడం విశేషం. నలుగురు అమ్మాయిలను పోషించే స్థోమత లేకపోవడంతో ముగ్గురు కవల పిల్లల్లో ఒక కుమార్తెను సమీప బంధువులకు ఇచ్చారు. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సమత, అనూష, అనిత... నిరుపేద కుటుంబానికి చెందిన రాములు గీత కార్మిక వృత్తి చేసుకుంటూ దాని ద్వారా వచ్చిన నగదుతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భర్తకు తోడుగా కమలమ్మ నిత్యం కూలి పనికి వెళ్లి కుటుంబానికి అండగా నిలుస్తోంది. ఇలా రోజు రెక్కలు ముక్కలు చేసుకుంటేనే జీవనం గడుస్తోంది. ఒకరోజు పనికి వెళ్లకపోవడంతో పస్తులున్న సందర్భాలెన్నో ఉన్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ముగ్గురు కుమార్తెలకు ఏలోటు రాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించారు.. తల్లిదండ్రుల కష్టాన్ని గమనించిన ముగ్గురు అక్కాచెల్లెళ్లలో ఏదైనా సాధించాలనే పట్టుదల ఏర్పడింది. ఆత్మరక్షణ విద్యలో బాలికలకు శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో 2011లో ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌పీజీఈఎల్ కింద బాలికలకు తైక్వాండో క్రీడలో శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఆ మగ్గురు సరదాగా తైక్వాండో క్రీడను నేర్చుకోవడం ప్రారంభించారు. వారి అసక్తి, పట్టుదలను గమనించిన శిక్షకుడు రమేశ్ మెలకువలు నేర్పించాడు. ప్రస్తుతం తైక్వాండో క్రీడలో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రస్తుతం సమత పీఈడీ ఎంట్రెన్స్‌లో రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకు సాధించి హైదరాబాద్‌లోని ప్రభుత్వ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయినిగా శిక్షణ పొందుతోంది. అనిత కేరళ రాష్ట్రం త్రివేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వసతి గృహంలో ఉంటూ తైక్వాండోలో శిక్షణ పొందుతోంది. అనూష జాతీయస్థాయిలో పలు పతకాలు సాధించింది.

కోచ్‌గా ఎదగాలని: మండల సమత



మహిళలు ఆపద సమయంలో తమకు తాము రక్షించుకోగలగాలి. తైక్వాండో దానికి దోహదపడుతుంది. తైక్వాండో రాణించి కోచ్‌గా ఎదిగి మరింత మంది బాలికలకు శిక్షణ ఇస్తాను. 2013లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన పైకా జాతీయస్థాయి పోటీల్లో రజత పతకం సాధించడం ఎప్పటికీ మరచిపోలేను. ప్రస్తుతం వ్యాయమ ఉపాధ్యాయినిగా ప్రభుత్వ కళాశాలలో శిక్షణ పొందుతున్నాను. బాలికలకు శిక్షణ ఇవ్వడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే నా లక్ష్యం.

సాధించిన విజయాలు..

- 2012లో హైదరాబాద్‌లో నిర్వహించిన పైకా రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం
- 2012లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం
- 2013లో కృష్ణాజిల్లాలోని కేతన్‌కొండ సీబీఆర్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో బంగారు పతకం
- 2013లో మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన పైకా జాతీయస్థాయి పోటీల్లో రజత పతకం, రూ.20వేల నగదు పురస్కారం.
- 2014లో జగిత్యాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయిపోటీల్లో బంగారు పతకం
- 2015లో మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి పోటీల్లో కాంస్య పతకం
- 2015లో మెదక్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం
- 2016లో మహారాష్ట్రలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది.
- 2017లో హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం
- 2017లో రంగారెడ్డి జిల్లా వికారాబాద్‌లో టీఎస్‌టీఏ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం
- 2017లో కేరళ రాష్ట్రంలోని కోజికోడ్‌లో టీఎఫ్‌ఐ నిర్వహించిన సౌత్‌జోన్ జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకం
- 2017లో జమ్ముకాశ్మీర్‌లో టీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది.

క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తాను: మండల అనూష



నిరుపేద కుటుంబంలో నుంచి ఎదిగినా అమ్మా నాన్నకు అండగా నిలిచేందుకు చదువుతోపాటు తైక్వాండో క్రీడలో రాణించి క్రీడా కోటాలో మంచి ఉద్యోగం సాధించాలి. తైక్వాండో క్రీడలో శిక్షణ పొందిన తరువాత ఆత్మస్థైర్యం పెరిగింది. నిత్యం క్రమం తప్పకుండా కోచ్ రమేశ్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నాను. అంతర్జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవడానికి కృషి చేస్తున్నాను.

సాధించిన విజయాలు

- 2013లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం
- 2016లో హైదారాబాద్‌లో టీఎస్‌టీఏ రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం
- 2016లో రంగారెడ్డి జిల్లా తాండూరులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయిలో రజత పతకం
- 2017లో కేరళ రాష్ట్రంలోని కోజికోడ్‌లో టీఎఫ్‌ఐ నిర్వహించిన సౌత్‌జోన్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది.
- 2017లో జమ్ముకాశ్మీర్‌లో టీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది
- 2017లో మహబూబాబాద్‌లో టీఎస్‌టీఏ సబ్‌జూనియర్ పోటీల్లో బంగారు పతకం

అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తాను : మండల అనిత



పలుమార్లు రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభను కనబరచి పతకాలు సాధించాను. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వసతి గృహంలో ఉంటూ నిపుణుల సమక్షంలో శిక్షణ పొందుతున్నాను. తైక్వాండో క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి జాతీయస్థాయిలో మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవడం కోసం కృషి చేస్తున్నాను. ఎప్పటికైన భారతదేశం తరపున ఆడాలనేదే నాలక్ష్యం.

సాధించిన విజయాలు

- 2014లో మధ్యప్రదేశ్‌లో ఎస్‌జీఎఫ్‌ఐ నిర్వహించిన జాతీయస్థాయిలో పాల్గొంది
- 2015లో అదిలాబాద్‌లో ఎస్‌జీఎఫ్‌ఐ నిర్వహించిన రాష్ట్రస్థాయిలో బంగారు పతకం
- 2015లో మహారాష్ట్రలో ఎస్‌జీఎఫ్‌ఐ నిర్వహించిన జాతీయస్థాయిలో పాల్గొంది.
- 2016 కేరళ రాష్ట్రంలో కేరళ తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో రజత పతకం
- 2017లో కేరళ రాష్ట్రంలోని కోజికోడ్‌లో టీఎఫ్‌ఐ నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది.
- 2017లో జమ్ముకాశ్మీర్‌లో టీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది.

అప్పులు చేసి పోటీల్లో పాల్గొన్నారు : రమేశ్, తైక్వాండో శిక్షకుడు

మండలంలో ఆరేళ్లుగా తైక్వాండోలో శిక్షణ ఇస్తున్నాను. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్లు సమత, అనూష, అనితలు నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. తల్లిదండ్రులు కూలి పనిచేస్తూ పిల్లలను చదివిస్తున్నారు. జాతీయస్థాయి ఎంపికైనప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా పోటీలకు వెళ్లేంత వరకు నమ్మకం ఉండేది కాదు. కనీస రవాణ ఖర్చులకు నగదు లేని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. జాతీయస్థాయిలో పాల్గొనేందుకు కావాల్సిన దుస్తులు, గార్డ్స్, ట్రాక్‌షూట్స్ కొనుగోలు చేయలేని దుస్థితి ఉండేది. తల్లిదండ్రులు అప్పు చేసి పిల్లలను పోటీలకు పంపించారు. ప్రస్తుతం ముగ్గురు అక్కాచెల్లెళ్లు జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారు. సరైన ప్రోత్సాహం లభిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారనే నమ్మకముంది.

పచ్చపచ్చగా.. ఖానాపురం ఠాణా..!

ఖానాపురం, న్యూస్‌టుడే: ఖానాపురం పోలీసుస్టేషన్ నూతన హంగులతో ముస్తాబవుతోంది. 1992లో ఏర్పాటైన పోలీసు స్టేషన్‌కు పదేళ్ల అనంతరం సొంత భవనం సమకూరింది. సమీపంలో పాకాల సరస్సు ఉన్నా ఠాణాలో పచ్చదనంపై ఇప్పటిదాకా ఎవరూ దృష్టి సారించలేదు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అభినవ్ ఠాణా సుందరీకరణపై దృష్టి సారించారు. ముందుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చుట్టూ స్థలాన్ని చదును చేయించారు. చుట్టూ ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చే మొక్కలు నాటారు. ప్రవేశ మార్గంలో, సిబ్బంది భవనాలకు వెళ్లే మార్గం, లోపల, బయట పూలమొక్కలు ఏర్పాటుచేశారు. వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి ప్రశాంత వాతావరణం కల్పించేలా పనులు ముమ్మరం చేశారు. ఇటీవల ఠాణా సందర్శనకు వచ్చిన డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ సునీతామోహన్, సీఐ కిషన్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



మొక్కలు నాటుతున్న డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ సునీతామోహన్



ఠాణా లోపల నాటిన పూలమొక్కలు



ఆహ్లాద వాతావరణాన్ని కల్పించాలన్నదే లక్ష్యం: అభినవ్, ఎస్సై, ఖానాపురం

డీసీపీ గారు ఠాణాకు వచ్చిన సమయంలో పరిసరాలు చూసి పలు సూచనలు చేసారు. సుందరంగా ఉంచడంతో పాటు పచ్చని చెట్లు ఉంటే ఇక్కడకు వచ్చేవారికి మంచి వాతావరణం ఉంచాలన్నదే లక్ష్యంగా పనులు చేపట్టాం. 250 పూలమొక్కలు, పెద్ద మొక్కలు తెప్పించి నాటించాం. చుట్టూ తక్కువ ఎత్తులో ప్రహరీ నిర్మించాం. ఠాణా పరిధిలో సుందరీకరణ పనులు చేపడతాం.

గతానికి భిన్నంగా.. సృజనాత్మక బోధన...!

☛ 'పడే భారత్ - బడే భారత్‌లో' ప్రైవేట్‌కు దీటుగా గుణాత్మక విద్య


☛ ఉపాధ్యాయుల సమష్టి కృషితో బాలల భవితకు వెలుగు


దుగ్గొండి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతో గతేడాదికి భిన్నంగా ప్రైవేట్‌కు దీటుగా గుణాత్మక విద్యను బోధిస్తూ విద్యార్థుల్లో ప్రతిభను, సృజనాత్మకతను పెంపొందిస్తూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది.. తొగర్రాయి ప్రాథమిక పాఠశాల. మూడేళ్ల క్రితం 65 మంది విద్యార్థులున్న పాఠశాలలో ప్రస్తుతం 158 మంది విద్యార్థులున్నారు... ఆకర్షణీయ తరగతి గదులతో వినూత్న పద్ధతిలో నిరంతరం కొత్తదనాన్ని చూపిస్తూ విద్యాబోధన చూస్తూ పాఠశాల మీద గ్రామస్థులకు నమ్మకం కలిగించారు... గతేడాది కేంద్ర ప్రభుత్వం ఆ పాఠశాలను 'పడే భారత్...బడే భారత్' పథకంలో భాగంగా తొగర్రాయి, మైసంపల్లి పాథ్రమికోన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. ఇదే అవకాశంగా భావించిన ఉపాధ్యాయులు గతానికి భిన్నంగా ఒకటి, రెండో తరగతుల విద్యార్థులకు సృజనాత్మకంగా పాఠాలు బోధిస్తున్నారు. ఐదేళ్ల లోపు పిల్లలకు ఆంగ్ల విద్యాబోధన, ఐదేళ్ల వయస్సు దాటిన పిల్లలో విజ్ఞానం మరింత పెరిగేలా సృజనాత్మక బోధన చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం... పథకంలో రోజూ రెండున్నర గంటలు చదవడం, రాయడం, గంటన్నర గణిత అంశాలు బోధిస్తున్నారు. అదనంగా వారంలో మూడురోజులు క్రీడలు, క్విజ్, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత కోసం ప్రతి రోజూ యోగా చేయిస్తూ ప్రత్యేక తరగతులు బోధిస్తున్నారు. పాఠశాలలోని ఆరుగురు ఉపాధ్యాయులు రోజూ ఒకరు అదనంగా ఉదయం సాయంత్రం రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను బృందాలుగా విభజించి చర్చల ద్వారా విషయ నివృత్తి చేస్తూ విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులు సులువుగా పాఠాలు నేర్చుకునేలా వివిధ రకాల ఛార్టులు రాయించారు. వాటి ఆధారంగా పిల్లలు పాఠాలు నేర్చుకుంటున్నారు.



తొగర్రాయి ప్రాథమిక పాఠశాల







సలువుగా వాటి గురించి తెలుసుకునేలా పాఠాలు బోధిస్తున్నారు. తల్లిదండ్రులతో ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేస్తున్నారు.

ఆకర్షణీయంగా పాఠశాల, తరగతి గదులు

పాఠశాల భవనాన్ని చిన్నారులు చదువుకొనే తరగతి గదులను రంగులతో అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అక్షరమాల సంఖ్య పట్టిక, ఆంగ్ల అక్షర పట్టికలు పక్షులు, జంతులు బొమ్మలు, కథలు, ఆట వస్తువులు, జాతీయ నాయకుల చిత్రాలు గదుల్లో రాయించారు. విద్యార్థులు

కేటాయించిన నిధులకు అదనంగా ఉపాధ్యాయుల విరాళం

పథకంలో ఎంపికైన పాఠశాలకు ఒకటి, రెండో తరగతి గదుల సుందరీకరణకు ప్రభుత్వం రూ.3000 కేటాయించింది. ఆ పనులకు నిధులు ఏమాత్రం సరి పడక పోవడంతో పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రజల భాగస్వామ్యంతో రూ39,000 స్వచ్ఛంద విరాళాలు సేకరించి పాఠశాలలోని అన్ని గదుల్లో ఆకర్షణీయంగా విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగపడే విషయాలపై చిత్రాలు వేయించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రధానోపాధ్యాయుడు, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమకూర్చారు. పాఠశాల యాజమాన్య కమిటీ సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలు నిర్వహిస్తున్న తీరుకు విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం ఏర్పడి తరచూ పాఠశాలకు వచ్చి విద్యాప్రమాణాలను పరిశీలిస్తూ నిర్వహణను పర్యవేక్షించే స్థాయికి వచ్చారు. గ్రామస్థులంతా పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపుతున్నారు. దుగ్గొండి మండలంలోని తొగర్రాయి ప్రాథమిక పాఠశాలలో మాత్రమే 158 విద్యార్థులున్నారు.



పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు

ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

–కుమారస్వామి, ప్రధానోపాధ్యాయుడు, ప్రాథమిక పాఠశాల, తొగర్రాయి



పాఠశాలలోని ఉపాధ్యాయులంతా సమష్టి కృషితో ముందుకు సాగుతున్నాం. పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతి నెల సమావేశాలు ఏర్పాటుచేసి ప్రగతి నివేదికలను అందజేస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల విద్యాబోధన మీద నమ్మకం కలిగి పాఠశాలకు పంపుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా నాణ్యమైన విద్యను బోధిస్తున్నాం. వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

వరంగల్‌లో జనవరి 7న పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక

పద్మశాలి కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో జనవరి 07న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, కాజీపేట, వరంగల్.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్స్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్‌నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123..

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar // Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా

మా WhatsApp Number: 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు 'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15	పిట్టగోడ రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు
03:00	తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30	పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30	నా షో నా ఇష్టం రిపీట్
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	అల్లరే అల్లరి
08:30	సరదాగా కాసేపు
09:00	పటాస్
09:30	మహాతల్లి
09:45	ఫ్రూట్స్
10:00	నా షో నా ఇష్టం రిపీట్
11:00	పటాస్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ. 10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్శీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

Star maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO — **ఉదయం:** 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

ఉపాధిహామి ద్వారా కూరగాయల సాగు



సకాలంలో వర్షాలు కురవక రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారు. ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా కూరగాయల పెంపకానికి రుణాలు అందిస్తున్నారు. దీంతో ప్రజలకు తమ గ్రామంలోనే ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగే అవకాశం ఏర్పడుతుంది.

నిబంధనలు: రైతులు కూరగాయల పందిళ్లు వేసుకోవడానికి అర ఎకరం పొలం ఉండాలి. దానికి బోరు నీటివసతి ఉండాలి. ఉపాధిహామి జాబ్‌కార్డు ఉండి, ఏడాదిలో కనీసం ఇరవై రోజులు పనిచేసి ఉండాలి. బోరు ఉన్నట్లు ధ్రువపత్రం, ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, రెండు ఫోటోలతో ఉపాధిహామి కార్యాలయంలో సంప్రదించాలి.

అర ఎకరంలో పందిరి వేయడానికి 110 రాతి కడీలు, 8 క్వింటాళ్ల ఇనుప వైరు అవసరం. కడీలు పాతడం, పందిరి వేయడం వంటి వాటికి రూ.1.13 లక్షలు ఖర్చవుతుంది. వీటిని పూర్తి రాయితీకింద 3 విడతల్లో చెల్లిస్తారు. వివరాలకు స్థానిక ఎంపీడీవో, ఉపాధిహామి కార్యాలయాల్లో సంప్రదించాలని నర్సాపూర్ ఎంపీడీవో శ్రవణ్‌కుమార్ తెలిపారు.

సాగు సులభం: కూరగాయల సాగుకు నీటి అవసరం ఎక్కువగా ఉండదు. ఎకరా వరి సాగుకు అవసరమయ్యే నీటితో సుమారు 4 ఎకరాల వరకు కూరగాయలు సాగుచేసే అవకాశం ఉంటుంది. ఆరుతడి పంటలుగా వీటిని పెంచవచ్చు. కాకర, బీర, సోర, టమాట, గుమ్మడి, చిక్కుడు వీటితోపాటు ఇతర పంటలను అంతర పంటలుగా సాగు చేసుకునే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ

రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగి ఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారిపోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపుపచ్చ రంగులో ఉన్న వందల కొద్ది నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి





హన్మకొండలోని వేయి స్తంభాల గుడిలో...



మహబూబాబాద్ జిల్లా కురవిలో...

నూతన ఉత్సాహం



వేయి స్తంభాల గుడిలో...

నవ వసంతం వచ్చేసింది.. ప్రజలందరూ స్వాగతం పలికారు.. ఆదివారం అర్ధరాత్రి మొదలైన వేడుకలు సోమవారం రాత్రి వరకు కొనసాగాయి. యువతీయువకుల కేరింతలతో సంబరాలు మిన్నంటాయి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసే విధంగా మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. వీధులన్నీ కొత్తందాలతో కళకళలాడాయి. నూతన వత్సరం శుభకరం కావాలంటూ ఆలయాలకు వెళ్లి ఇష్టదైవాలను వేడుకున్నారు. దీంతో వరంగల్ అయిదు జిల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. స్నేహితులు, అధికారులు ఒక్కచోటకు చేరి కేకులు కోశారు.

–న్యూస్‌టుడే యంత్రాంగం



జనగామ జిల్లా చిల్పూరులో...



హన్మకొండలో కేకు కోస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మ



జనగామ క్యాంపు కార్యాలయ ఆవరణలో కలెక్టర్ శ్రీదేవసేన...



మహబూబాబాద్ జిల్లా మరిపెడలో...



ఏటూరునాగారంలో కేకు కోస్తున్న జయశంకర్ జిల్లా కలెక్టర్ మురళి



హన్మకొండలో పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు...




వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేటలో



వరంగల్ అర్బన్ జిల్లా ధర్మసాగర్‌లో...



శివనగర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?


1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

హాయ్! బుజ్జీ!!

అంకెల్లో బొమ్మ




ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే
– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్
సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

ఒకరు మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం

వెంకటాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని విజయపూరికాలనీ సమీపంలోని కొత్తపల్లి రహదారి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో వాహనంపై ఉన్న ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. ఈ సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. వెంకటాపురం నుంచి వెళుతున్న లారీ చర్ల మార్గం నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న లచ్చయ్య, రాములు, ముత్తయ్య తీవ్ర గాయాలపాలయ్యారు. 108 వాహన సిబ్బంది పైలెట్ రాధాస్వామి, ఈఎంటీ రామయ్య సంఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను భద్రాచలం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. వీరిలో లచ్చయ్య చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూరు ఠాణా పరిధిలోని ధర్మాపురానికి చెందినవారుగా పోలీసులు తెలిపారు. సోడి ముత్తయ్య, రాములుకు కాళ్లూ, చేతులు విరిగాయి. వీరు ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నారు. ఆధార్ కార్డు ఆధారంగా వివరాలు తెలుస్తున్నాయి. ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీతో పాటు ఓ వ్యక్తి కాళ్లపై నుంచి వెళ్లడంతో కాళ్లు, చేతులు విరిగాయి. వెంకటాపురం వైపు నుంచి వెళుతున్న లారీ ఇక్కడి మూల మలుపు వద్దకు రాగానే ముందు చక్రం పేలడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ఘటన ప్రాంతం వద్ద ఆనవాళ్లను బట్టి తెలుస్తోంది. ద్విచక్ర వాహనం ఛిద్రమైంది. ప్రమాద వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి..

ధర్మసాగర్, న్యూస్‌టుడే: ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం వరంగల్ అర్బన్ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల శివారులోని సింగసానికుంటకట్టపై చోటు చేసుకుంది. ఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మోర్తాల వినయ్‌కుమార్‌రెడ్డి (25) ఓ రైతుకు చెందిన పొలాన్ని తన ట్రాక్టర్‌తో దున్ని సింగసానికుంట కట్టపైకి ఎక్కుతుండగా కట్టపై నుంచి ట్రాక్టర్ బోల్తాపడింది. వినయ్‌కుమార్ ట్రాక్టర్ కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్దపెండ్యాలకు చెందిన మోర్తాల రవీందర్‌రెడ్డి, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు కాగా వినయ్‌కుమార్‌రెడ్డి చిన్న కొడుకు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి రవీందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సర్పంచి తోట స్రవంతి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచి...


లచ్చునాయక్ (పాతచిత్రం)

రామన్నగూడెం(కొడకండ్ల), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచి మృతి చెందిన సంఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామన్నగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. కునుసోత్ లచ్చునాయక్ (56) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా టైరు పగిలిపోవడంతో వాహనం అదుపుతప్పి పడిపోయింది. కింద పడిన లచ్చునాయక్‌కు తీవ్ర గాయాలు కావడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు.

జిల్లాకో సైబర్‌క్రైం పోలీసు స్టేషన్

> అన్ని జిల్లాలో సైబర్ నేరాలు పెరిగాయి.. వాటిని అడ్డుకునేందుకు ప్రతి జిల్లాకు ఒక సైబర్‌క్రైం స్టేషన్ ఏర్పాటు చేస్తాం.
>
> - 2017 సంవత్సరం నేరాల రౌండప్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి అన్న మాటలివి.

☛ డీజీపీ ప్రకటనతో బాధితులకు న్యాయం

☛ నేరాల నియంత్రణకు నిర్ణయం

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరువాత నేరాలు కూడా అదే స్థాయిలో పెరిగాయి. గతంలో తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలు, దారి దోపిడీలు, దాడి చేసి దోచుకోవడం ఇలా పలు రకాల నేరాలు ఉండేవి. ప్రస్తుతం అందుకు భిన్నంగా జరుగుతున్నాయి. ఇందులో ప్రధానమైంది సైబర్ క్రైం. బాధితుడికి తెలియకుండానే నష్టపోయే ప్రమాదముంది. క్షణాలలో డబ్బులు ఆవిరి అవుతుంటాయి. తెలుసుకునేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. మోసపోయిన తరువాత పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే ఫలితం ఉండదు. కేసు నమోదు చేసిన పోలీసుల విచారణలో జాప్యం జరుగుతుంది. దీంతో బాధితులకు న్యాయం జరిగే అవకాశం తక్కువ. కానీ ఈ విభాగం ఏర్పడితే జిల్లా కేంద్రం నుంచి సైబర్ నేరాలను విచారణ చేసేందుకు అవకాశం ఉంటుంది.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో మాత్రమే ఈ విభాగం ఉంది. ఇక్కడ జరిగిన నేరాలను పోలీసుల ఛేదిస్తున్నారు.


సైబర్ క్రైం విభాగంలో సిబ్బంది

మోసపోతే అంతే సంగతులు

సైబర్‌క్రైం అంటేనే మనుషులు కనిపించకుండా చేసే మోసం. ఫేస్‌బుక్, వాట్సాప్, బ్యాంకు ఏటీఎం కార్డు నంబర్‌తో ఈ నేరాలు జరుగుతుంటాయి. ఈ నేరానికి పాల్పడే నిందితులు ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ ఉన్న వారికి ఫోన్ ద్వారా మాట్లాడతారు. వారి వివరాలను తెలుసుకుంటారు. ఆన్‌లైన్ ద్వారా మోసాలకు పాల్పడుతుంటారు. వారిని పట్టుకోవాలంటే వారు మాట్లాడిన ఫోన్ నంబర్ వాటి వివరాలను సహజంగా తెలుసుకోవలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. చాలా వరకు ఇవి దొరకడం లేదు. దీంతో కొన్ని రోజులు విచారణ చేసిన తరువాత పోలీసులు కేసులు పట్టించుకోవడం లేదు. ఇతర కేసులను ఛేదించినంతగా పోలీసులు వీటిని చేయడంలేదు. సకాలంలో బాధితులకు న్యాయం జరగడం లేదు. సైబర్ క్రైంలో మోసపోతే అంతే సంగతులు. ఈ విభాగం ఏర్పడితే ప్రయోజనం చేకూరుతుంది.

సత్వర న్యాయం

సైబర్ క్రైం గురించి చాలా మందికి తెలియదు. ఆన్‌లైన్‌లో మోసపోయిన వారికి మాత్రం తెలుస్తుంది. పలువురు వ్యక్తులు సైబర్ మోసాల బారిన పడి పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగిన సందర్భాలున్నాయి. చివరకు న్యాయం జరగపోవడంతో పోయిన సొమ్ము రాబట్టుకోలేక వదిలేసిన సందర్భాలున్నాయి. సైబర్‌క్రైం పోలీసుస్టేషన్ ఉంటే బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది. పోయిన సొమ్మును కొంతవరకైనా బాధితులకు ఇప్పించేందుకు అవకాశం ఉంటుంది.

జిల్లా స్థాయిలో ఉంటే ఉపయోగం

జిల్లా స్థాయిలో సైబర్‌క్రైం పోలీసుస్టేషన్ ఏర్పాటు చేయడంతో మోసపోయిన బాధితుడు వెంటనే అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేస్తాడు. ఈ పోలీసుస్టేషన్‌లో అనుభవజ్ఞులైన సిబ్బంది ఉండడంతో వారు వెంటనే స్పందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ విభాగంలో పని చేసే సిబ్బంది పూర్తిగా శిక్షణ తీసుకొని ఉంటారు. వారు కేసులను ఛేదించడంలో ముందుంటారు. వీరికి ఇలాంటి నేరాలపై పూర్తిగా అవగాహన ఉంటుంది. కేసు నమోదు చేసిన తరువాత విచారణ ప్రారంభమవుతుంది. వీరికి ఉన్న నెట్‌వర్క్‌తో నేరస్థులను సులువుగా కనిపెట్టే అవకాశముంది. దీని వల్ల బాధితులను న్యాయం జరుగుతుంది. ఇప్పటి వరకు శాంతి భద్రతల పోలీసుస్టేషన్లలో నమోదైన సైబర్ క్రైం నేరాలను వీరు ఛేదించేందుకు వీలుంటుంది. దీంతోపాటు ఈ నేరాలపై అవగాహన కల్పించేందుకు సైబర్‌క్రైం విభాగం పోలీసులు చర్యలు తీసుకుంటారు.

డాక్టర్ విశ్వనాథరావు ఇక లేరు

☛ బోన్ క్యాన్సర్‌తో అమెరికాలో మృతి

☛ రేపు కాజీపేటకు భౌతికకాయం

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: స్నేహశీలి నిరాడంబరుడు డాక్టర్ వడితెల విశ్వనాథరావు(75) ఇక లేరు. కాలర్ బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ అమెరికాలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు మృతి చెందారు. వైద్య సేవలతో నగర ప్రజలకు సుపరిచితుడు.

తాను పుట్టిన 27 రోజులకే తండ్రి టైఫాయిడ్‌తో అకాల మరణం పొందడంతో పట్టుదలతో చదివి వైద్యుడయ్యారు. చిరునవ్వుతో పలకరించే డాక్టర్ విశ్వనాథరావు మిగిలిన వైద్యులకు స్ఫూర్తిగా నిలిచారు. గ్రామీణులకు వైద్యసేవలందించాలనే లక్ష్యంతో నలభై ఏళ్ల క్రితం కాజీపేటలో మొట్ట మొదటి నర్సింగ్‌హోంను స్థాపించారు. మూడు తరాల ప్రజలకు వైద్య సేవలందించిన ఘనత ఆయనకుంది. మరో వైపు హిందూ ధర్మాన్ని కాపాడటానికి తన సమయాన్ని వెచ్చిస్తూ ఆలయాల నిర్మాణానికి కృషి చేశారు.


పీవీ.నరసింహారావుతో విశ్వనాథరావు (పాతచిత్రం)

స్వస్థలం హుజూరాబాద్ సింగపురం..

డాక్టర్ విశ్వనాథరావు స్వస్థలం హుజూరాబాద్ సమీపంలోని సింగపురం. ముగ్గురు అన్నదమ్ములు. ఇద్దరు అక్కల్లో ఆఖరువాడు విశ్వనాథరావు. పెద్దన్నయ్య వడితెల రాజేశ్వరరావు, రెండో అన్నయ్య ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు. విశ్వనాథరావు ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత వైద్యసేవలోనే కొనసాగారు. ఆయన సతీమణి డాక్టర్ సులోచన కాకతీయ విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర ఆచార్యులుగా పనిచేశారు. కుమారుడు డాక్టర్ పవన్‌కుమార్ జిల్లాలో రేడియోలాజిస్టుగా పని చేస్తుండగా, కూతురు డాక్టర్ లలిత అమెరికాలో వైద్యురాలిగా పని చేస్తోంది. విశ్వనాథరావు దివంగత ప్రధాని పీవీ.నరసింహారావు(బావమరిది) దగ్గర బంధువుగా, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు సోదరుడు అనే విషయం చాలా మందికి తెలియదు. పీవీ నరసింహారావు, రాష్ట్ర, కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన కాలంలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ ఇంటికి వచ్చి వెళ్లేవారు.

గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా..


సోదరులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, రాజేశ్వరరావుతో..

ఏటా వరంగల్ నగరంలో నిర్వహించే గణేష్ ఉత్సవాలకు ప్రభుత్వం యంత్రాంగం డాక్టర్ విశ్వనాథరావును కన్వీనర్‌గా నియమించేది. ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లు వంటి విషయాలపై డాక్టర్ సేవలు ప్రభుత్వం తీసుకునేది. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. బ్రాహ్మణ సంఘం ముఖ్య సలహాదారునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు. రాజకీయ వైషమ్యం లేని వ్యక్తి కావడంతో జిల్లా అభివృద్ధికి మంత్రులు, కలెక్టర్లు ఆయన సలహాలు తీసుకునేవారు. బ్రాహ్మణ సమావేశాలు ఎక్కువగా కాజీపేటలోని డాక్టర్ విశ్వనాథరావు గృహంలోనే జరిగేవి. జిల్లాకు ఏ హిందూ పీఠాధిపతి వచ్చినా డాక్టర్‌ను కలిసి వారింట్లో విడిది చేస్తుంటారు.


దేవాలయం నిర్మాణానికి పునాది వేస్తూ.. (పాతచిత్రం)

సెప్టెంబరులో అమెరికాకు..

2017 సెప్టెంబరులో కాలర్ బోన్‌పై చిన్న కంతి ఏర్పడింది. వెంటనే హైదరాబాద్, ఇండో అమెరికా క్యాన్సర్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించగా క్యాన్సర్‌గా నిర్ధారించారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో సైతం వైద్య చికిత్సకు వెళ్లారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. విశ్వనాథరావు అకాల మరణంతో తెలిసిన వారు తీవ్ర విషాదానికి గురయ్యారు. మరణవార్త తెలిసిన వెంటనే హుస్నాబాద్ ఎమ్మెల్యే వడితెల సతీష్‌బాబు (విశ్వనాథరావు అన్న కుమారుడు) కాజీపేటకు చేరుకొని కుమారుడు డాక్టర్ పవన్‌కుమార్‌ను ఓదార్చారు. అమెరికా నుంచి భౌతికకాయాన్ని బుధవారం కాజీపేటకు తీసుకురానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గొర్రెకుంట(సంగెం), న్యూస్‌టుడే: అప్పులు తీర్చలేక ఆదివారం అర్ధరాత్రి ఉరి వేసుకొని ఒకరు మృతి చెందిన సంఘటన గీసుకొండ మండలం కార్పొరేషన్ రెండో డివిజన్‌లోని గొర్రెకుంటలో సోమవారం చోటుచేసుకుంది. గీసుకొండ పోలీసుల కథనం ప్రకారం రెండో డివిజన్‌లోని గొర్రెకుంటలో నివాసముంటున్న కోట మొగిళి(50) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ జీవనం కోసం అప్పులు చేసిన మొగిళి మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం రాత్రి భార్య లక్ష్మి వద్ద రూ.50 తీసుకొని మద్యం కొనుగోలు చేసి తాగాడు. భార్య లక్ష్మి ప్రార్థనాలయానికి వెళ్లిన సమయంలో మొగిళి ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సుమారు 2 గంటల ప్రాంతంలో చర్చి నుంచి ఇంటికి తిరిగి వచ్చిన భార్య లక్ష్మి వచ్చి చూసి నిశ్చేష్టురాలయింది. పోలీసులకు సమాచారం అందించింది. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

What was the previous name of WTO?



Writer: K. Srinivasa Rao
Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవిత్వోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవిత్వోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

ప్రతిభ

'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి ...?



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. 'అందరూ ఒక్కటే' అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి 'మేము సైతం' అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడీని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - 'చెరసాలల్ పృధుచంద్రశాలలెయగున్... ' అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి 'కోకిలస్వామి' అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

'ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని 'మహాత్ముడి ఆస్థాన కవి' అంటారు. 'తెనుగులెంక' (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి 'రాష్ట్ర గానం', 'మహాత్మకథ', 'ధర్మజ్యోతి' లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరినిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధ భారతం' రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

'మాతలకు మాత సంకల సంపత్సమేత
మా భరతమాత'

అన్న జాషువా 'బాపూజీ', 'నేతాజీ' లాంటి ఖండ కావ్యాలే కాకుండా, 'గబ్బిలం' సగమంతా దేశభక్తిని చాటేదే. గడియారం వేంకటశేషశాస్త్రి 'శివభారతం', దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణా ప్రతాపసింహ', విశ్వనాథ 'ఝూన్సీలక్ష్మి' ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. 'జాతీయ గేయ కవిసార్వభౌమ'గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన 'మాకొద్దీ తెల్లదొరతనము దేవా..' అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన 'స్వరాజ్యసోపానాలు', 'గాంధీ మహోదయం', కొప్పరపు సుబ్బారావు రాసిన 'రోషనార', వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన 'ప్రతాపరుద్రీయం' లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 'గాంధీ దండకం' రాస్తే మంగిపూడి 'గాంధీ శతకం' రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ 'దేశభక్తి' గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్ర రాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

భావ కవిత్వోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. 'లిరికల్ పొయెట్రీ' పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్‌స్పియర్ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. 'భావ కవిత్వం' అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి 'అభావ కవిత్వం' అంటే సముచితంగా ఉంటుందన్నారు. 'వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే' అన్నారు సి. నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు 'తృణకంకణం' కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన 'అమలిన శృంగార సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి
నాయని సుబ్బారావు - వత్సల
అడవి బాపిరాజు - శశికళ
శివశంకరశాస్త్రి - హృదయేశ్వరి
విశ్వనాథ - కిన్నెరసాని

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను 'ఆంధ్రా షెల్లీ' అంటారు. 'కృష్ణపక్షం'లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మి త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. 'రేయి కడుపున చీకటి ఛాయవోలె' అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం 'అంధానుకరణ' తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు 'నేటికాలపు కవిత్వం' అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం 'పులుముడు కవిత్వం'గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. 'కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము' అని సినారె ప్రకటించారు.

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకవుల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	'ఆకులో ఆకునై పూవులో పూవునై .....' 'నవ్విపోదురుగాక నాకేటిసిగ్గు' 'నా మరణశయ్య పరచుకున్నాను నేనె'
నాయని సుబ్బారావు	'దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను'
నండూరి సుబ్బారావు	'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు'
బసవరాజు అప్పారావు	'కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే'
రాయప్రోలు సుబ్బారావు	'సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ'
గురజాడ అప్పారావు	'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును'
విశ్వనాథ సత్యనారాయణ	'జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా'

అభ్యాస ప్రశ్నలు

1. 'చెరసాలల్ పృధు చంద్రశాలలె యగున్ ....' అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. 'మహాత్ముడి ఆస్థాన కవి'గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. 'జాతీయ గేయ కవిసార్వభౌమ' ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. 'నిరుద్ధ భారతం' రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. 'కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి' రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. 'జాతీయోద్యమ కవిత్వం'పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి.ఎన్. రెడ్డి 4) ఆరుద్ర

8. 'శ్రీగాంధి నామం మరువాం మరువాం ...' అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. 'అమలిన శృంగార సిద్ధాంతం' అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. 'శశికళ' ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడివి బాపిరాజు 4) ఎవరూకాదు

13. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....' అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ

15. 'నేటి కాలపు కవిత్వం' రచించిందెవరు?
1) సి.ఆర్. రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

రైల్వేస్టేషన్‌లో ☛ వరంగల్‌లో క్యాంటీన్ మూసివేత

ఆకలి కేకలు

☛ తాగునీరు, అల్పాహారం దొరక్క ప్రయాణికుల ఆందోళన

☛ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని అధికారులు

☛ బయటి నుంచి పదార్థాలను విక్రయిస్తున్న ప్రయివేటు వ్యక్తులు

న్యూస్‌టుడే, రైల్వేస్టేషన్ (శివనగర్)

● దిల్లీ-చెన్నై మార్గంలోని బల్లార్షలో వేకువజామున 4 గంటలకు బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం 8 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. ఆ రైలులో విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, చెన్నై వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా ఉంటారు.

● వేకువజామున బల్లార్షలో ఏం తింటాంలే.. వరంగల్‌లో టిఫిన్ తీసుకోవచ్చని భావించే ప్రయాణికులు ప్రస్తుతం ఆకలితో అలమటిస్తున్నారు.

● చెన్నై-దిల్లీ మార్గంలో నడిచే రైళ్లలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోంది. ఈ మార్గంలో విజయవాడ దాటిన తర్వాత చాలా రైళ్లకు వరంగల్‌లోనే స్టాపింగ్ ఉంటుంది. విజయవాడలో వేకువజామున 4 గంటలకు తమిళనాడు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుంది. ఈ రైలు వరంగల్‌కు వచ్చేసరికి ఉదయం 7 గంటలు లేదా 7.30 గంటలవుతుంది. విజయవాడలో వేకువజామునే అల్పాహారం తీసుకోని ఎక్కువ మంది ప్రయాణికులు వరంగల్‌లో తిందామని రైలు ప్లాట్‌ఫాంపైకి వచ్చే సమయం కోసం ఎదురుచూస్తుంటారు. తీరా రైలు ఆగిన తర్వాత క్యాంటీన్ మూసి కనిపిస్తుంది. మళ్లీ ఈ రైలు బల్లార్షలోనే ఆగుతుంది. అప్పటికి మధ్యాహ్నం 12 గంటలవుతుంది. ఈలోగా పిల్లలు, వృద్ధులు, చక్కెర వ్యాధిగ్రస్థులు కడుపులో ఆకలిమంటతో అలమటించాల్సిందే.

వరంగల్ రైల్వేస్టేషన్‌లో గత ఏడాది నవంబరు 18వ తేదీన ఆహార పదార్థాలను విక్రయించే క్యాంటిన్‌ను కాంట్రాక్టు గడువు ముగియడంతో అధికారులు మూసివేశారు. అప్పటి నుంచి రైలు ప్రయాణికులకు ఆహార పదార్థాలను అందించడానికి అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లేవీ చేయలేదు. ఫలితంగా దాదాపు 50 రోజులుగా క్యాంటీన్ అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే సమయంలో ప్రయివేటు వ్యక్తులు, అనధికార హాకర్లు అడ్డదారిలో స్టేషన్‌లోకి ప్రవేశించి నాణ్యతలేని, నాసికరం ఆహార పదార్థాలను అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వారి వద్ద తినుబండారాలను తీసుకునే ప్రయాణికుల్లో పలువురు అస్వస్థతకు గురవుతున్నారు. నిత్యం



స్టేషన్‌లో పాపడాలు విక్రయిస్తున్న ప్రయివేటు వ్యక్తి

ప్యాంటీకార్ ఉన్నా..

దక్షిణ మధ్య రైల్వే ఐఆర్‌సీటీసీ ద్వారా ప్రయాణికులకు తినుబండారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. పలు రైళ్లలో వంటబోగీలు ఉన్నా అందులో తయారుచేసి విక్రయించడం ఎప్పుడో మానుకున్నారు. పైగా క్యాటరింగ్ సిబ్బంది విక్రయించే పదార్థాల ధర ఎక్కువగా ఉంటుందని ప్రయాణికులు వీటిపై ఆసక్తి చూపడం లేదు. లీటరు నీటి సీసా రూ.15 చొప్పున విక్రయించాల్సి ఉండగా రూ.20 వసూలు చేస్తున్నారు. అరలీటరు శీతలపానీయాన్ని రూ.30కి అమ్మాల్సి ఉండగా రూ.40 చొప్పున తీసుకుంటున్నారు. పులిహోర, వెజ్ బిరియానీ, అండా బిరియానీ, చికెన్ బిరియానీ ధరలు రూ. 50, 60, 70, 100గా ఉంటున్నాయి. ధర ఎక్కువగా ఉన్న కారణంగా వీటిని తీసుకోవడానికి సాధారణ ప్రయాణికులు వెనక్కి తగ్గుతున్నారు.

స్థలం ఎంపిక చేసినా..

వరంగల్‌లో ఐఆర్‌సీటీసీ బేస్ కిచెన్ ఏర్పాటుకు ఇటీవల స్థలాన్ని పరిశీలించి ఎంపికచేశారు. అయితే వంటలు చేసి, ఆహార పదార్థాలను ప్యాకింగ్ చేసి విక్రయించడానికి తగిన వ్యక్తులు అందుబాటులో లేక ప్రయాణికుల ఆకలిని తీర్చలేకపోతున్నారు. కొత్తగా టెండర్ పిలిచి క్యాంటీన్ నిర్వహణకు ఎవరైనా ముందుకొచ్చే వరకు ఐఆర్‌సీటీసీ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఏ' గ్రేడ్ స్టేషన్.. ఆహార పదార్థాలు దూరం..

వరంగల్ రైల్వేస్టేషన్ దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ తర్వాత రెండో పెద్దదిగా, ఏ' గ్రేడ్ స్టేషన్‌గా గుర్తింపుపొందింది. వరంగల్ స్టేషన్ మీదుగా దిల్లీ, విజయవాడ, హైదరాబాద్ మార్గాల్లో ప్రతి రోజూ పగటి వేళల్లో 35, రాత్రి సమయంలో 45 వరకు రైళ్లు పరుగులు తీస్తుంటాయి. ఆయా రైళ్లలో కనీసం 30 వేల మంది ప్రయాణిస్తుంటారు. కాజీపేట సబ్ డివిజన్ జంక్షన్‌గా ఉన్నా, చెన్నై-దిల్లీ మధ్య వారిధిగా ఉన్న వరంగల్ స్టేషన్‌లోనే దిల్లీ, చెన్నై మధ్య నడిచే రైళ్లన్నీ ఆగుతాయి. ప్రయాణికుల రైళ్లన్నీ రాత్రివేళల్లోనే ఎక్కువగా నడుస్తుంటాయి. విజయవాడలో అర్ధరాత్రి 12 గంటలకు బయలుదేరే గోదావరి ఎక్స్‌ప్రెస్, ఒంటిగంటకు బయలుదేరే గౌతమీ ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లన్నీ వరంగల్ స్టేషన్‌కు తెల్లవారుజామున వస్తాయి. ఆ సమయంలో ప్రస్తుత చలికాలంలో వేడివేడిగా టీ తాగాలని ప్రయాణికులు ఆశపడతారు. అలాంటి వారికి గ్లాసుడు తేనీరు దొరకడం లేదు. ఇదే పరిస్థితి దిల్లీ నుంచి చెన్నై మధ్య నడిచే రైళ్లలోని వారు ఎదుర్కొంటున్నారు. దిల్లీ-చెన్నై మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ విజయవాడలో ప్రారంభమైతే వరంగల్‌లోనే ఆగుతాయి. అనంతరం బల్లార్షాలోనే నిలుస్తాయి. విజయవాడ నుంచి వరంగల్‌కు 4 గంటల ప్రయాణం, వరంగల్ నుంచి బల్లార్షా మధ్య కూడా అంతే దూరం ఉంటుంది. అంటే బల్లార్షాలో తెల్లవారుజాము



హాకరు చుట్టూ చేరిన ప్రయాణికులు

మున నాలుగు గంటలకు బయలుదేరిన రైలు వరంగల్‌కు వచ్చేసరికి ఉదయం 8 గంటలవుతుంది. సాధారణ రైళ్లకు 6 గంటల సమయం పడుతుంది. అదే సమయంలో అల్పాహారం కోసం ప్రయాణికులు ఎదురుచూస్తుంటారు. వరంగల్‌లో క్యాంటీన్‌ను మూసివేసిన విషయం తెలియని ప్రయాణికులు బల్లార్ష దాటిన తర్వాత వరంగల్‌లో టిఫిన్ తీసుకుందామని భావిస్తారు. రైలు ఆగినా ఆహారపదార్థాలు అందక వీరంతా విజయవాడ వెళ్లే వరకు ఆకలితో మాడిపోవాల్సిందే. ఉదయం 8 గంటలకు వరంగల్ నుంచి రైలు బయలుదేరితే విజయవాడ వెళ్లేసరికి మధ్యాహ్నం 12 గంటలవుతుంది. అప్పటివరకు రైళ్లలో ప్రయాణించేవారు ఆకలితో ఎలాంటి ఇబ్బందులు పడుతుంటారో రైల్వే అధికారులు అర్థం చేసుకోవడం లేదు.

ప్రత్యామ్నాయం లేదు.. అడ్డదారికి అడ్డులేదు..

రైల్వేస్టేషన్‌లో క్యాంటీన్‌ను మూసివేయడానికి ముందు కనీసం తాత్కాలికంగా ఐఆర్‌సీటీసీ ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయాల్సి ఉండగా ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోలేదు. వరంగల్ నుంచి విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, కేరళ, తమిళనాడులతో పాటు హైదరాబాద్, బల్లార్షా వైపు దిల్లీ, మహరాష్ట్ర, గుజరాత్, నాగ్‌పూర్, చత్తీస్‌ఘడ్ తదితర ప్రాంతాలకు రోజువారీ రైళ్లతో పాటు వారంలో రెండు, మూడు రోజులు నడిచే రైళ్లు వెళ్తుంటాయి. ఆయా రైళ్లలో ప్రయాణికులు ఆహార పదార్థాలు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని తెలుసుకున్న పలువురు అనధికార హాకర్లు స్టేషన్‌లోకి అడ్డదారిలో వచ్చి జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది ఎదుటనే ఆహార పదార్థాలను విక్రయిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

ప్రయివేటు విక్రయాలు...

రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఉండే ఓ మహిళ తన మనుషుల ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో రైళ్లలో ఆహార పదార్థాలను అనుమతి లేకుండా విక్రయిస్తోంది. ఈమెపై అప్పుడప్పుడు కేసులు పెట్టి అధికారులు వదిలేస్తున్నారు. ఓ ప్రజాప్రతినిధి అండతో మరో ఇద్దరు వ్యక్తులు ఇలాగే అడ్డదారిలో రైళ్లలో ఆహార పదార్థాలను తరలించి విక్రయిస్తున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం

- గన్నవరం వెంకటేశ్వర్లు, రైల్వేస్టేషన్ మేనేజర్

రైలు ప్రయాణికులకు ఆహార పదార్థాలను అందించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులను సంప్రదించాం. త్వరలోనే స్టేషన్‌లోని స్టాళ్ల నిర్వాహకులతో తినుబండారాలను రైళ్లతో పాటు ప్రయాణికులకు అందించడానికి చర్యలు తీసుకుంటాం. క్యాంటీన్ నిర్వహణకు టెండర్లను సికింద్రాబాద్ స్థాయిలో నిర్వహించాలి. ఈ పనిలో ప్రస్తుతం అధికారులు ఉన్నారు.

ఇగ్నో ప్రవేశాలకు 31 వరకు గడువు

రంగంపేట, న్యూస్‌టుడే: వరంగల్‌లోని లాల్ బహదూర్ కళాశాల ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) అధ్యయన కేంద్రం ద్వారా వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీ వరకు గడువు ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ, కేంద్రం సమన్వయకర్త ఎస్వీరమణారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇగ్నోలో సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చునని చెప్పారు. ఆయా కోర్సులు పూర్తిచేసినవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. కోర్సుల్లో చేరేందుకు ఆసక్తిగలరు 98493 81085 నంబరులో సంప్రదించాలని కోరారు.

కొత్త ఏడాదిలో సకల శుభాలు కలగాలి

భద్రకాళి అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

రంగంపేట, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో కోటి ఆశలు.. ఏడాదంతా మంచే జరగాలి. సకల శుభాలు కలగాలి.. చల్లగా చూడు.. దీవించమ్మా అంటూ శ్రీభద్రకాళి అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తజనం తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ప్రత్యేక, సాధారణ క్యూలైన్లలో భక్తులు బారులుదీరారు. ఆలయంలోని శ్రీవల్లభ గణపతి, శ్రీభద్రకాళి అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అర్చనలు చేశారు. ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. ప్రముఖ విద్యావేత్త చుక్కా



భద్రకాళి అమ్మవారి సన్నిధిలో చుక్కా రామయ్య

రామయ్య, టీఎస్ఎన్పీడీసీఎల్ ఛైర్మన్ అన్నమనేని గోపాల్‌రావు, తెలంగాణ జైళ్ల శాఖ వరంగల్ రేంజీ డీఐజీ కేశవనాయుడు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎంజీఎం ఆస్పత్రి కూడలిలోని శ్రీరాజరాజేశ్వరాలయం, హంటర్‌రోడ్‌లోని శ్రీసంతోషిమాత ఆలయం, భద్రకాళి రోడ్‌లోని శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయాల్లో కూడా భక్తుల రద్దీ నెలకొంది.

నర్సంపేట

బేటీ బచావో బేటీ పడావో జిల్లా ఛైర్‌పర్సన్‌గా పద్మావతి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పడావో జిల్లా ఛైర్‌పర్సన్‌గా మహబూబాబాద్‌కు చెందిన ఒ.పద్మావతిని నియమించినట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య తెలిపారు. ఈ పథకంపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు.

జిల్లా కన్వీనర్‌గా అబ్దుల్ అజీమ్

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: ముస్లిం హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కన్వీనర్‌గా మహ్మద్ అబ్దుల్ అజీమ్‌ను నియమించినట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ పటేల్ సోమవారం ప్రకటనలో వెల్లడించారు.

నూతన సంవత్సర సంబురాలు

నర్సంపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలో వివిధ వర్గాల ప్రజలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, వివిధ సంఘాల బాధ్యులు సోమవారం ఘనంగా సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా వర్గాలకు చెందిన వారంతా వారి హోదాను, వయసును మరిచి కేరింతలు కొడుతూ హుషారుగా, ఉల్లాసంగా వేడుకలను జరుపుకొన్నారు. అదే క్రమంలో స్థానిక ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ నేతృత్వంలో వైద్యులు, సిబ్బంది కేక్ కోసం పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. స్థానిక అక్షర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్‌రెడ్డి కేకు కోయగా, మాంటిస్సోరి పాఠశాలలో వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. గతేడాది జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఏడాదిలో మంచి నడవడికతో ఉత్తమ ఫలితాలు పొందాలని తెలిపారు. దళిత బహుజనులంతా రాజ్యాధికారం దిశగా పోరాటాలు చేస్తూ ముందుకు అడుగులు వేయాలని దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం వ్యవస్థాపకుడు బాబు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆసంస్థ ఆధ్వర్యంలో కేక్‌ను కోసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. హక్కుల సాధనకు అందరు ఐక్యంగా ఉద్యమించాలని తెలిపారు. వేడుకల్లో ఆసంఘం బాధ్యులు రమేశ్, వెంకటేశ్వర్లు, సతీశ్, ఖలీల్, చందన్, రవీందర్, సాయికిరణ్‌లు పాల్గొన్నారు.

చెన్నారావుపేట, న్యూస్‌టుడే: 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ చెన్నారావుపేట మండల ప్రజలు సోమవారం జరుపుకొన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ భవనంలో ఎంపీపీ , జడ్పీటీసీ సభ్యుడు , ఛైర్మన్ కేకు కోసి సంబురాలు చేసుకున్నారు. రానున్న సంవత్సరం ప్రతి ఒక్కరికీ అన్ని విధాల కలిసి రావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

మల్లంపల్లి(దుగ్గొండి), న్యూస్‌టుడే: మండలంలోని మల్లంపల్లిలో యంగ్ ఇండియా రన్‌పర్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి కేకు కత్తిరించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో యంగ్‌ఇండియా రన్‌పర్ ఇండియా అధ్యక్షుడు వినోద్‌కుమార్, వెంకన్న , శ్రీనివాస్, రమేశ్, సాయి,శివ, సంతోష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన ఏడాది ప్రారంభ వేడుకలు సోమవారం మండలవాసులు ఘనంగా జరుపుకొన్నారు. అర్ధరాత్రి ఠాణాలో ఎస్సై అభినవ్ పోలీసు సిబ్బంది, కుటుంబాలు, చిన్నారుల మధ్య కేకు కోసి సంబురాలు చేశారు. సోమవారం కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఎంపీపీ రవీందర్‌రావు కేకు కోసి వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం సెలవు రోజు కావడంతో పాకాలలో పర్యాటకుల సందడి నెలకొంది. అర్ధరాత్రి నుంచి తెల్లవారేదాకా యువకుల జోష్ కొనసాగింది. ఆటపాటలతో సందడి నెలకొంది. నూతన సందర్భ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి, న్యూస్‌టుడే: నల్లబెల్లిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నల్లబెల్లి బస్టాండు ఆవరణలో సోమవారం యువకులు కేకు కోసి ప్రయాణికులకు పంచి పెట్టారు. అంతకుముందు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ పలువురు యువకులు కేరింతలు కొడుతూ ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ పెద్దఎత్తున సందడి చేశారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో కేకులు కోసి సంబరాలు చేసుకున్నారు. ప్రధాన రోడ్లపై రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల విద్యార్థులు తోటి స్నేహితులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.

స్థానిక రామాలయంలో భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు రామిని నాగరాజు, అనుములు నితీశ్, ముత్యాల ఐలయ్య, తెలంగాణ విజయ్, శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ, న్యూస్‌టుడే: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాల్లో యువత కేరింతలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. అర్ధరాత్రి దాకా వేచి ఉండి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ప్రతి వీధుల్లో డీజేలను ఏర్పాటు చేసుకొని పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేలా ముగ్గులు వేశారు. చాలా ఇళ్లల్లో అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కోసి తమ కుటుంబాలతో సంతోషాన్ని పంచుకున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు పలు వీధుల్లో గస్తీ నిర్వహించారు.

● నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్‌లో పోలీసులు కేకు కోసి సంబరాలను జరుపుకున్నారు. నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సీఐ కేకును కోశారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్‌కుమార్, ఏఎస్సై కట్టమల్లు, కానిస్టేబుళ్ళు రామకృష్ణ, సుధీర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

● తెరాస నాయకుల ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో తెరాస నాయకులు తాళ్ళూరి లక్ష్మయ్య, బండి యాకయ్య, బొడ్డుపల్లి అజయ్‌కుమార్, బూరుగు నరేశ్, నరేందర్ యాదగిరి, రవి, వెంకన్న పోలీసులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్, న్యూస్‌టుడే: నర్సంపేట మండలంలో యువకులు, మహిళలు కేరింతలు, ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి గ్రామాల్లో అందరు వీధుల్లోకి చేరుకుని నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. పలు గ్రామాల్లో సంగీత్ కార్యక్రమాలు నిర్వహించి మహిళలు నృత్యాలు చేశారు. గ్రామాల్లోని యువకులు ఆదివారం రాత్రి 12 గంటలకు కేకులు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.


మాంటిస్సోరి పాఠశాలలో..


నర్సంపేట అంబేడ్కర్ కూడలిలో..


ఖానాపురం ఠాణాలో..

2018 ఏడాది మొదటి రోజు సోమవారం తెల్లవారుజాము నుంచే ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అన్ని గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు.


నర్సంపేట ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో..


నెక్కొండ పోలీసు స్టేషన్ ఆవరణలో..


మల్లంపల్లిలో సుదర్శన్‌రెడ్డికి కేకు తినిపిస్తున్న దృశ్యం


నల్లబెల్లిలో..


నల్లబెల్లిలో నూతన సంవత్సర కేకు కోస్తున్న యువకులు

రాష్ట్రంలో ప్రగతి లేని పాలన

నల్లబెల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ది ప్రగతి లేని పాలన కొనసాగుతోందని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి కడియాల వీరాచారి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మూడున్నరేళ్ల కాలంలో వాగ్దానాలను వల్లె వేయడం తప్ప సాధించింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చిన అనంతరం నాలుగు వేల మంది అన్నదాతలు తనువు చాలించారని వాపోయారు. నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బొడిగె సమ్మయ్య, ఇస్లావత్ రవి, ఉపర్బంచి రవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నల్లబెల్లి, న్యూస్‌టుడే: నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన ఆకిటి శివాజీ, ఉష, ఉపేందర్, గోపాల్‌రావు, రవి, బాలరాజుల ఆధ్వర్యంలో 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయన్నారు. వీరిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్థానిక పార్టీ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అశోక్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

'అవినీతికి పాల్పడుతున్న కార్మికశాఖ అధికారులు'

కొమ్మాల(గీసుకొండ), న్యూస్‌టుడే: కార్మిక శాఖ అధికారులు అవినీతికి పాల్పడుతూ డబ్బులు ఇస్తేనే కేసులు పరిష్కరిస్తున్నారని లేదంటే వారి గురించే పట్టించుకోవడంలేదని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.బ్రహ్మాచారి ఆరోపించారు. గీసుకొండ మండలం కొమ్మాలలో సోమవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మాచారి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు చనిపోయినా లేదా ప్రమాదంలో గాయాలపాలైనా వారికి ఆర్థిక సహాయం అందించడంలో అధికారులు బాగా అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరి అవినీతిపై గత నెల 18న గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటిదాకా పట్టించుకోలేదన్నారు.

నర్సంపేట

అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యం



పద్మశాలి సంఘం డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న బాధ్యులు

నర్సంపేట, న్యూస్‌టుడే: పట్టణంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నగరపంచాయతీ పాలకవర్గం కట్టుబడి చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని నగరపంచాయతీ ఛైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ తెలిపారు. పట్టణంలోని పద్మశాలి వేడుకల మందిరంలో పద్మశాలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కండేయ కాలనీ అభివృద్ధికి నగరపంచాయతీ నుంచి అధిక నిధులు కేటాయింపునకు కౌన్సిలర్లతో మాట్లాడతానని చెప్పారు. ఆ సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సభ్యులంతా తమ తోడ్పాటును అందించాలన్నారు. సమావేశంలో శ్రీనివాస్, కోటేశ్వర్, శ్రీధర్, సరస్వతిలు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, న్యూస్‌టుడే: రైతు సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఈపాస్ విధానం ద్వారానే ఎరువుల విక్రయించాలని చెన్నారావుపేట ఎంపీపీ అశోక్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈపాస్ విధానాన్ని సోమవారం చెన్నారావుపేట మండల పరిధిలోని సహకార సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రారంభించారు. మండలానికి మొత్తం 18 ఈపాస్ యంత్రాలు రాగా వాటిని ఎంపీపీ ఎరువుల డీలర్లకు పంపిణీ చేశారు. డీలర్లు సైతం ఈపాస్ విధానం ద్వారా ఎరువులు విక్రయంచకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఏఓ హరిప్రసాద్ హెచ్చరించారు.



ఈపాస్ యంత్రాలు పరిశీలిస్తున్న ఎంపీపీ, తదితరులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నర్సంపేట, న్యూస్‌టుడే: కాలానుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందడుగు వేయాలని ప్రముఖ వైద్యురాలు విద్య తెలిపారు. గతంతో పోలిస్తే మహిళల్లో కొంత చైతన్యం వచ్చిందని కాని అంతటితో ఆగకుండా ఆడ పిల్లలకు ఉన్నత విద్యను చెప్పి వారు ఉన్నత స్థాయిలో స్థిరపడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సంతోషిమాత ఎస్‌ఎల్‌ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూనగర్‌లో పొదుపు సంఘాల మహిళలు సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పొదుపు సంఘాల మహిళలనుద్దేశించి ఆమె మాట్లాడారు. ఆధునిక సమాజంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అందరూ సంఘటితంగా ఎదుర్కొని తిప్పికొట్టాలని తెలిపారు. నిత్యం సంఘంలో ఎదురవుతున్న సంఘటలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఆడ పిల్లలపై వివక్ష చూపకుండా వారికి ఉన్నత విద్యపే అందించాలని చెప్పారు. అంతకు ముందు మహిళలతో కలిసి కేకును కోసి మిఠాయిలు పంచుకొని సంబురాలు చేసుకున్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నర్సంపేట, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతికి స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు తమ వంతు తోడ్పాటును అందించాలని నగరపంచాయతీ ఛైర్మన్ వెంకటనారాయణ తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు పున్నం కొమరయ్య, మంజుల దంపతులు నర్సంపేటలోని లెనిన్‌నగర్ కాలనీలోని పేదలకు సోమవారం ఉచితంగా అందజేసిన దుప్పట్లు వారు పంపిణీ చేశారు. కనీస వసతులకు దూరంగా వెనుకంజలో ఉన్న కాలనీలో పక్షం రోజుల్లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి పేదలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తానని వైద్యుడు వీఎం జయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో భిక్షపతి, ఇంద్రసేనారెడ్డి, కుమార్‌రెడ్డి, కాలనీ బాధ్యులు పాల్గొన్నారు.

తాపీ వర్కర్స్ గౌరవాధ్యక్షుడిగా అమ్మరాజేష్

అమీనాబాద్(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: చెన్నారావుపేట మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ తాపీ వర్కర్స్ సంఘం గౌరవ అధ్యక్షుడిగా అమ్మరాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మంగళగిరి సదయ్య, ఉపాధ్యక్షునిగా దయ్యాల లింగమూర్తి, కార్యదర్శిగా శీలం శంకర్, కోశాధికారిగా కాట్ల రాములు, నాగేంద్ర చారిలను ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు.

దైవభక్తితోనే మత సామరస్యత

గురిజాల(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: దైవభక్తితోనే మతసామరస్యత సిద్దిస్తుందని దేవనాథ చినజీయర్ స్వామి అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల పరిధిలోని హనుమాన్‌దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రంగనాథస్వామి పూర్ణకుంభంతో స్వామికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమాజంలో ఎలా జీవించాలని అనే అంశాలను ఉటంకిస్తూ ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో మండల పరిధిలోని భక్తులు పాల్గొన్నారు.

తెరాస గ్రామ కమిటీల ఎన్నిక

మంగళవారిపేట(ఖానాపురం), న్యూస్‌టుడే: గ్రామ పరిధిలోని నాజీతండా, వేపచెట్టుతండా గ్రామ కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జులు వల్లెపు శ్రీనివాస్, మేడిద మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నాజీతండా కమిటీ అధ్యక్షుడిగా కిషన్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా రాము, కార్యదర్శులుగా నరేష్, రాజు, కోశాధికారిగా వాగ్య, సలహాదారుడిగా తేజు, యూత్ కమిటీ బాధ్యులుగా వెంకన్న, కిషన్‌నాయక్, రమేశ్, పరమేశ్, రవికుమార్, బాలు ఎన్నికయ్యారు. వేపచెట్టు తండా కమిటీ అధ్యక్షుడిగా భూక్య వెంకన్న, ఉపాధ్యక్షులుగా భిక్షపతి, దస్రు, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, కార్యదర్శులుగా బిచ్య, రెడ్య, కోశాధికారిగా కిషన్, సలహాదారుడిగా కేట్య ఎన్నికయ్యారు.

భగత్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

ధర్మారావుపేట(ఖానాపురం), న్యూస్‌టుడే: గ్రామంలోని భగత్ సింగ్ యువజన సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు కొల్లూరి దేవేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా రమేశ్, కార్యదర్శిగా కర్ణాకర్, కన్వీనర్‌గా యాకస్వామి, కోశాధికారిగా వెంకటేశ్వర్‌రావు, ముఖ్యకమిటీ బాధ్యులుగా సురేశ్, ఎల్లయ్య, కుమారస్వామి, కర్ణాకర్ ఎన్నికయ్యారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

తిమ్మంపేట(దుగ్గొండి), న్యూస్‌టుడే: నేటినుంచి రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరాను ప్రభుత్వం ప్రారంభించడంతో మండలంలోని తిమ్మంపేటలో సోమవారం ఏర్పాటు చేసిన కేసీఆర్ చిత్ర పటానికి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు రైతులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సుకినె రజిత, రైతు సమన్వయసమితి సమన్వయకర్త తోకల నరసింహారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి డైరెక్టర్లు రాజమౌళి, బీరం రమాదేవి, ఎన్నారైల ఫోరం తెరాస విభాగం అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇటుకాలపల్లి(నర్సంపేట రూరల్), న్యూస్‌టుడే: సీఎం కేసీఆర్ రైతు కష్టాలు తెలిసిన నాయకుడని అందుకే 24 గంటల విద్యుత్తు అందిస్తున్నారని తెరాస మండల బాధ్యులు మచ్చిక నర్సయ్య అన్నారు. నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో సోమవారం తెరాస ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నర్సయ్య మాట్లాడుతూ.. ఈనెల 4, 5 తేదీల్లో ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, రాజుపేట గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ గ్రామ సర్పంచి కొమ్మాలు, ఎంపీటీసీ సుధాకర్, నాయకులు రాంప్రసాద్, అశోక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఐక్యంగా పోరాడాలి



నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులు

నర్సంపేట, న్యూస్‌టుడే: న్యాయమైన సమస్యల సాధనకు జంగమ సమాజమంతా ఐక్యతతో ముందుకు సాగి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని జంగమ సమాజం జిల్లా నాయకులు శంకరయ్య తెలిపారు. నర్సంపేటలో సోమవారం జంగమ మహిళా సమాజం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జంగమ మహిళా సమాజం జిల్లా కమిటీ అధ్యక్షురాలిగా రజనీదేవి, ప్రధాన కార్యదర్శిగా గురుమూర్తి కాత్యాయని, కోశాధికారిగా పొల్లోటి కాత్యాయని, కార్యదర్శులుగా పానుగంటి ఉమాదేవి, ఉగ్గిడి శ్యామల, కాపర్తి దేవిక, మంగినపల్లి రజనీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

గురు గోవింద్ సింగ్ జయంతి



సిక్కు ధర్మాన్ని ప్రబోధిస్తున్న సత్నాం సింగ్ మహరాజ్

వేంనూరు(నెహ్రూసెంటర్), న్యూస్‌టుడే: జనన మరణాలతో పాటు సర్వపాపాలను సమూలంగా హరింపజేసే శక్తి గురువులకు మాత్రమే ఉందని పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌కు చెందిన సత్నాం సింగ్ మహరాజ్ తెలిపారు. సోమవారం స్థానిక వేంనూరు శివారు నేతాజీ తండాలో గురుగోవింద్‌సింగ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురుద్వార అఖాల్ బుంగ సాహెబ్ గురూజీ, బాదర్ సాహెబ్ ప్రచార్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈప్రాంతంలో సిక్కు మతంపై అనేక మందికి అవగాహన లేదని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చేతన్యం కలిగించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో దీప్‌సింగ్, ఛరత్‌సింగ్, అరవింద్ సింగ్, ప్రేమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రుడి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కురవి, న్యూస్‌టుడే: వీరభద్రస్వామి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. 2018 కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలిరావడంతో కురవి క్షేత్రం భక్తులతో సందడిగా మారింది. సోమవారం తెల్లవారుజామున ఆరు గంటల నుంచే భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున రావడంతో ఆలయం ప్రాంగణం కిక్కిరిసింది. వచ్చిన భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ కార్యనిర్వాహణ అధికారి రాజేంద్రం అర్చకులతో పూజా కార్యక్రమాలు చేయించారు.

● కొత్త సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్యే మాలోతు కవిత సోమవారం కురవి వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈయన వెంట ఎంపీపీ ఉమా, జడ్పీటీసీ సభ్యురాలు కవిత, ఆలయ ఛైర్మన్ రాజూనాయక్, తెరాస మండల అధ్యక్షుడు తోట లాలయ్య, పిచ్చిరెడ్డి, దైద భద్రయ్య, నాగిరెడ్డి, రవి పాల్గొన్నారు..

డోర్నకల్, న్యూస్‌టుడే: డోర్నకల్‌లో అలివేలు మంగమ్మ, పద్మావతి అమ్మవార్లతో వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం కనుల పండువగా జరిగింది. స్థానిక బ్యాంకు వీధిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన దేవతా మూర్తుల పరిణయం నూతన సంవత్సరం తొలి రోజు భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇక్కడ ఏటా కల్యాణం జరిపించడం ఆనవాయితీ. కల్యాణాన్ని మనసారా ఆస్వాదించిన భక్తులు పులకరించారు.

పీహెచ్‌సీలో ప్రసవం

దుగ్గొండి, న్యూస్‌టుడే: దుగ్గొండి పీహెచ్‌సీలో వెంకటాపురం బీసీ కాలనీకి చెందిన మంద ప్రవలిక అనే గర్భిణి సోమవారం సాయంత్రం ప్రసవించి పండంటి బాబుకు జన్మనిచ్చిందని పీహెచ్‌సీ వైద్యాధికారి కొమరయ్య తెలిపారు. స్టాఫ్‌నర్సులు సబిత, రాణి , ఏఎన్‌ఎం భవాని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తి

తెరపై ఈనాడు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: రామకృష్ణ కళామందిర్: MCA **మిడిల్ క్లాస్ అబ్బాయి** అశ్విని కళామందిర్: **ఒక్క క్షణం** వెంకటేశ్వర కళామందిర్: **2 కంట్రీస్**
పాలకుర్తి: తిరుమల పిక్చర్ ప్యాలెస్: MCA **మిడిల్ క్లాస్ అబ్బాయి**

గ్యాస్ సమాచారం

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: తొర్రూరులోని తిరుమల భారత్‌గ్యాస్ ఏజెన్సీలో డిసెంబర్ 29వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి ఏజెన్సీ పరిధిలోని తొర్రూరు, నెల్లికుదురు, మరిపెడ, కేసముద్రం, పాలకుర్తి మండలాల వినియోగదారులకు మంగళవారం సిలిండర్‌లను సరఫరా చేస్తామని గ్యాస్ కార్యాలయం సిబ్బంది తెలిపారు.

అనాథ వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

సీతారాంపురం(దేవరుప్పులరూరల్), న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే దయాకర్‌రావు అన్నారు. నూతన సంవత్సరాది సందర్భంగా సోమవారం ఆయన సీతారాంపురంలోని ప్రేమసదనం అనాథ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కని పెంచిన తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు సరఫరా చేయడాన్ని హర్షిస్తూ రైతులు, గ్రామస్థులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బంజర గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాలోతు సంతోష్, గడ్డం మల్లయ్య, దేవరుప్పుల ఉపసర్పంచి తండ్రి యాకయ్య, మాదాపురం గ్రామానికి చెందిన రామక్కల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.

ప్రైవేట్ అధ్యాపకులకు చేయూతనివ్వాలి

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: ప్రైవేట్ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసగౌడ్ అన్నారు. స్థానిక అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ప్రైవేట్ అధ్యాపకులు నేడు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. ఉపకారవేతనాలను వెంటనే విడుదల చేసి, ప్రైవేట్ అధ్యాపకులకు ఆరోగ్య కార్డులు, రెండుపడక గదుల ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోటగిరి కుమార్, సభ్యులు కొండయ్యచారి, సతీష్, అశోక్‌గౌడ్, రవికుమార్, శ్యామ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పూలే అవార్డుకు ఎంపిక

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న మర్సకట్ల అనిల్‌కుమార్ రాష్ట్రస్థాయి పూలే అవార్డుకు ఎంపికైనట్లు సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వి.కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ పురస్కారాన్ని ఈనెల 3న హన్మకొండలోని అంబేడ్కర్ భవన్‌లో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా అందుకోనున్నట్లు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ జానయ్య, అధ్యాపకులు అనిల్‌కుమార్‌ను అభినందించారు.

నేడు టీమాస్ ఆధ్వర్యంలో గ్రామాల సందర్శన

జనగామ టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో నేడు టీ-మాస్ ఆధ్వర్యంలో గ్రామాల సందర్శన కార్యక్రమం ఉన్నట్లు టీమాస్ మండల ఛైర్మన్ ధర్మభిక్షం తెలిపారు. స్థానికంగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీమాస్ ఆధ్వర్యంలో 9 బృందాలుగా వివిధ గ్రామాలను సందర్శించి ప్రజల నుంచి వారి సమస్యలను తెలుసుకోనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి మండల కేంద్రంలో రిలే దీక్షలు చేయనున్నట్లు ఆయన వివరించారు. నాయకులు అరుణ్, సతీశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 3న హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు ఉద్యోగుల సంఘం 327 యూనియన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు 327 యూనియన్ జిల్లా కార్యదర్శి నరేందర్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా ఆ సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ ఆవిష్కరణకు అధికసంఖ్యలో విద్యుత్తు ఉద్యోగులు జిల్లా నుంచి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు వేణు, నరోత్తంరెడ్డి, బాల, వీరాంజనేయులు, రాంబాబు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంతో విజయాలు అందుకోవాలి

ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో మరింత ఉత్సాహంతో ముందుకెళ్లి విజయాలను అందుకోవాలని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. కిష్టాపురం క్రాస్ రోడ్డు సమీపంలో సోమవారం తెరాస ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కోసి పంచి పెట్టారు. కార్యక్రమంలో తెరాస మండల ప్రధాన కార్యదర్శి రంగు కుమార్, తెరాస, టీఆర్ఎస్‌వీ నాయకులు పూస మధు, తాళ్లపల్లి సంతోష్, అష్రఫ్, సత్తూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేకు కోసం కార్యకర్తలు, నాయకులకు పంచిపెట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నె సోమయ్య, ఏఎంసీ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, తెరాస మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సోమేశ్వరరావు, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, నాయకులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాది సందర్భంగా పెద్దవంగరలోని పార్వతీ రామలింగేశ్వర ఆలయం, దుర్గామాత ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చనలు, అభిషేకాలు చేశారు. రమేష్, భద్రయ్యచారి, నరేష్, మురళీధర్, సురేష్‌బాబు, వేణు తదితరులు పాల్గొన్నారు.

సూర్యతండ(రాయపర్తి), న్యూస్‌టుడే: సూర్యతండాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. కార్యకర్తలకు మిఠాయిలను పంచిపెట్టారు. కార్యకర్తలు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు ఆమ్యానాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, సరికొండ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి, న్యూస్‌టుడే: సరికొత్త ఆశలు, ప్రణాళికతో నూతన సంవత్సరంలో ముందుకెళతానని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే కేక్ కోసి కార్యకర్తలు, నాయకులకు పంచి పెట్టారు. తెరాస మండలాధ్యక్షుడు నాగిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు యాకాంతరావు, మండల ఉపాధ్యక్షుడు గూడ దామోదర్, కమ్మగాని నాగన్న, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు. రాజీవ్‌చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే దయాకర్‌రావు క్షీరాభిషేకం చేశారు.

కొడకండ్ల,న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం కొడకండ్లలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


కిష్టాపురంలో కేక్ కోస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: తొర్రూరులో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజలు కేకులు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఇళ్ల ఎదుట రంగుల ముగ్గులు వేశారు. కొత్త సంవత్సరం ప్రజలందరికీ సుఖ సంతోషాలు తీసుకురావాలని మహబూబాబాద్ జిల్లా సంయుక్త కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి అన్నారు. తొర్రూరులోని అతిథి గృహంలో సోమవారం ఆయన కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి జేసీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెరాస మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

అమ్మాపురం(తొర్రూరు),న్యూస్‌టుడే: అమ్మాపురంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో సందడి చేశారు.


పెద్దవంగరలో ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కొడకండ్ల శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


తొర్రూరులో కేక్ కోస్తున్న జేసీ దామోదర్‌రెడ్డి

అధునాతన పద్ధతులతో అధిక దిగుబడులు

రాయపర్తి, న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయంలో అధునాతన పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఎంపీపీ గుగులోతు విజయ, జడ్పీటీసీ సభ్యురాలు వంగాల యాకమ్మ అన్నారు. ఈ పాస్ యంత్రాలకు రైతుల ఆధార్ సంఖ్యలను అనుసంధానం చేసి ఎరువులు, పురుగుమందులను అందజేసే కార్యక్రమాన్ని సోమవారం రాయపర్తిలో ప్రారంభించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను వెల్లడించడం వల్ల రైతులు ఎంత మోతాదులో ఎరువులు వేయాలో తెలుస్తుందన్నారు. మోతాదుకు మించి ఎరువులు వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. దుకాణదారులు యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఎండీ ఉస్మాన్, వ్యవసాయాధికారి అడప కవిత, వ్యవసాయ విస్తరణాధికారి శిరీష, ఎరువుల దుకాణదారులు సతీష్, రమేశ్, రైతులు పాల్గొన్నారు.


ఈపాస్ యంత్రంతో ఎరువులు అందజేస్తున్న ఎంపీపీ విజయ

గోడ పత్రికల ఆవిష్కరణ



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 6, 7 తేదీల్లో వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలకు సంబంధించిన గోడ పత్రికలను పట్టణంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆ సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ దస్తగీర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం లేదన్నారు. విద్యారంగ సమస్యలపై చర్చించేందుకు ఆ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు షబ్బీర్, షఫీ, దేవేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి

ఘనంగా అయ్యప్ప పడిపూజ

దేవరుప్పులరూరల్, న్యూస్‌టుడే: దేవరుప్పుల సోమవారం అయ్యప్ప భక్తులు మహాపడిపూజ నిర్వహిం చారు. ఇరుముళ్లు ధరించారు. కార్యక్రమంలో గురుస్వామి లక్ష్మీనారాయణ, మల్లేష్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపులు

సూచికబోర్డులు లేక తరచూ ప్రమాదాలు



వల్మిడిలో..

పాలకుర్తి, న్యూస్‌టుడే: పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో రహదారులపై పలు చోట్ల ఉన్న మలుపులు ప్రమాదకరంగా మారాయి. మలుపుల వద్ద సూచిక బోర్డులు లేవు. రహదారికి ఇరువైపులా కంప చెట్లు కమ్ముకుపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పాలకుర్తి, తొర్రూరు, రాయపర్తి, కొడకండ్ల, పెద్దవంగర, దేవరుప్పుల మండలాల పరిధిలో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. తొర్రూరు మండలం నాంచారిమ



కోతులబాద శివారులో..

డూరు నుంచి పాలకుర్తి వరకు, పాలకుర్తి నుంచి జనగామ వరకు, దేవరుప్పుల మండలం కోలుకొండ, లింగాలఘనపురం మండలం చీటూరు, కుందారం, నెల్లుట్ల క్రాస్ రోడ్డు వరకు మలుపులున్నాయి. కోలుకొండ నుంచి శాతాపురం వరకు రహదారికి ఇరువైపులా కంప చెట్లు ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. ఇక్కడ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నా కంపచెట్లను తొలగించడం లేదు. పాలకుర్తి మండలం నుంచి రాయపర్తికి వెళ్లే పీఆర్ రోడ్డు ప్రమాదకరంగా ఉంది. కొండాపురం, కొలన్‌పల్లి, కొండూరు, బురాన్‌పల్లి వరకు రహదారి వెంట కంప చెట్లు పెరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాలకుర్తి నుంచి కొడకండ్లకు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా ఉంది. వల్మిడి, ముత్తారం, నర్సింగాపురం గ్రామాల పరిధిలోని మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పాలకుర్తి నుంచి వయా విస్నూరు, మైలారం, దర్మాపురం మీదుగా దేవరుప్పులకు వెళ్లే రోడ్డు దయనీయంగా ఉంటుంది. మైలారం వద్ద 5 ప్రమాదకర మలుపులున్నాయి. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, వాహనచోదకులు కోరుతున్నారు.

పనుల్లో భాగంగానే సరిచేయాలి

పాషా, పీఆర్ ఏఈ, పాలకుర్తి

పాలకుర్తి పరిధిలోని పంచాయతీ రోడ్లపైనే అధికంగా మలుపులున్నాయి. మైలారం, వల్మిడి, ముత్తారం, కొండాపురం పరిధిలోని రహదారులు ప్రమాదకరంగా ఉంటాయి. మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేసేలా కృషి చేస్తా.

పేదలను ఆదుకుంటున్న ప్రభుత్వం



మహిళకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

రామవరం(కొడకండ్ల)న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధ పడుతున్న పేదలను ప్రభుత్వం ఆదుకుంటోందని ఎమ్మెల్యే దయాకర్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను సోమవారం ఆయన అందజేశారు. రామవరంలో పెండ్లి రామనర్సమ్మ కుటుంబానికి రూ.47 వేలు, కొడకండ్లకు చెందిన మమత కుటుంబానికి రూ.60 వేల చెక్కులను అందజేశారు. ఇటీవల మృతి చెందిన సహకార సంఘ మాజీ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామోజీ, తెరాస మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, తెరాస ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తా

తరిగొప్పుల(నర్మెట్ట), న్యూస్‌టుడే: బొంతగట్టునాగారం బొత్తలపర్రె గ్రామాల ఏడు పోచమ్మల దేవాలయ ఆవరణలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తామని ఆలయ కమిటీ ఛైర్మన్ కేశిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జాతర ప్రాంగణంలో పనులపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతులు కల్పిస్తామని అన్నారు. జాతర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సహకారం అందిస్తామని తెలిపారన్నారు. రైతు కమిటీ సభ్యులు, భూక్య జూంలాల్‌నాయక్, ఎల్లగౌడ్, శ్రీనివాస్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

మద్దూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు తాటి పన్నుల చెల్లింపును రద్దు చేయడం పట్ల గౌడ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా సోమవారం జరిగిన గౌడ సంఘం సమావేశంలో ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు బూర్గు శంకర్ మాట్లాడుతూ మంత్రి పద్మారావు, ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌ల ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కేసీఆర్ గీత కార్మికులకు ప్రమాద బీమాను పెంచడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గీత కార్మికులు రుణపడి ఉన్నారన్నారు. సంఘం మండల అధ్యక్షుడు రామస్వామి, రవి, రమేశ్, రాజు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

శామీర్‌పేట (జనగామ రూరల్), న్యూస్‌టుడే: మండలంలోని శామీర్‌పేటలో రైతు సంఘం ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని షాలోం బాప్టిస్టు చర్చిలో 50 కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. సంఘం జిల్లా నాయకుడు సాదం జంపన్న మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ, సంతోషాలతో గడపాలని కోరారు. చర్చి పాదర్లు కరుణాకర్, దేవ సహాయం, లలిత, కింగ్స్ ఫెలోషిప్ చర్చి పాస్టర్ శ్యాంసాన్, న్యాయవాది చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వాహనం అదుపు తప్పి మాజీ సర్పంచికి గాయాలు

కూటిగల్ (మద్దూరు), న్యూస్‌టుడే: కూటిగల్ శివారు రెడ్యానాయక్ తండాకు చెందిన మాజీ సర్పంచి జయరాంనాయక్ తన ద్విచక్ర వాహనం అదుపు తప్పి సోమవారం తీవ్ర గాయాలపాలయ్యారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. జయరాం సొంత పనుల కోసం తన ద్విచక్ర వాహనంపై మద్దూరుకు వెళ్లి సోమవారం సాయంత్రం కూటిగల్‌కు తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో రేబర్తి పోచమ్మ గుడి వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన కుక్కను తప్పించబోయి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో జయరాంకు కుడి కాలు విరిగిపోవడంతో పాటు పలు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స కోసం స్థానికులు 108 ద్వారా చేర్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి అతని బంధువులు సిద్దిపేటకు తీసుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు.

దళిత యువకులపై దాడిచేసిన వారిని శిక్షించాలి

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: కొండపాక మండలం వెలికట్టలో దళిత యువకులపై దాడిచేసి కులం పేరుతో దూషించిన డీసీసీబీ ఛైర్మన్ చిట్ల ఉపేందర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా సహాయ కార్యదర్శి రామగల్ల అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వం పోలీసు అధికారులు నిర్లక్ష్యం వల్లే ఇవి కొనసాగుతున్నాయన్నారు. కంత్రి అయిలయ్య, బాబు, మహేశ్, సవాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మర్రిముచ్చాల (చేర్యాల), న్యూస్‌టుడే: కొమురవెల్లి మండలం మర్రిముచ్చాలకి చెందిన చదరపల్లి యాదగిరి (25) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. సిద్దిపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న ఆయన ఆదివారం రాత్రి మర్రిముచ్చాలకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా పొన్నాల సమీపంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య, కొడుకు ఉన్నారు. యాదగిరిపైనే ఆధారపడిన కుటుంబం ఆయన మృతితో అయోమయంలో పడిపోయిందన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపీటీసీ సభ్యురాలు పుల్లం అనూరాధ, మాజీ సర్పంచి భిక్షపతి గౌడ్ కోరారు.

ప్రమాదవశాత్తు యువకుడు..

జాలపల్లి (మద్దూరు), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు టాటా ఏస్ వాహనం అదుపు తప్పి పడటంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జాలపల్లిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. జాలపల్లికి చెందిన ఐలేని రాజమణి కుమారుడైన సాయికుమార్ (17) తన మిత్రులతో కలిసి టాటా ఏస్ వాహనంలో ఆదివారం రాత్రి నంగునూరు మండల కేంద్రానికి వెళ్లారు. అక్కడ పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృత దేహానికి సోమవారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించారు. సాయికుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి.

ముమ్మరంగా వరి నాట్లు



హరిపిరాల చెరువులో పుష్కలంగా ఉన్న నీరు



కర్కాలలో సిద్ధం చేసిన నారుమడి

తొర్రూరు,న్యూస్‌టుడే: పాలకుర్తి నియోజకవర్గంలో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మిషన్‌కాకతీయ పనులతో చెరువుల్లో నీరు చేరడంతో వరి సాగు విస్తీర్ణం మరింత పెరగనుంది. దీనికి తోడు ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు ఇస్తుండడంతో రైతులు సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే వరినారు పోసిన రైతులు ట్రాక్టర్లు, నాగళ్లతో పొలం దున్నే పనుల్లో నిమగ్నమయ్యారు. కొందరు రైతులు పొలం దున్ని గొర్రుతో చదును చేసి వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. తొర్రూరు మండలంలోని అమ్మాపురం, హరిపిరాల, తొర్రూరు, కంఠాయపాలెం, చింతలపెల్లి, కర్కాల తదితర గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారు. పెద్దవంగర మండలంలో చిట్యాల, చిన్నవంగర, పెద్దవంగర, అవుతాపురం, గంట్లకుంట్ల గ్రామాల్లో వరి సాగు పనులు చేపట్టారు. చెరువుల్లో నీరు ఉండడంతో చిట్యాల తదితర గ్రామాల్లో గతంలో కంటే వరి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. రాయపర్తి, కొడకండ్ల మండలాల్లో రిజర్వాయర్లు ఉన్నందున సాగునీటికి ఇబ్బంది లేదని రైతులు పేర్కొంటున్నారు. ఎస్సారెస్పీ నాటిని విడుదల చేసి జలాశయాలను నింపితే సాగు విస్తీర్ణం మరింత పెరుగుతుందని రైతులు కోరుతున్నారు.

నియోజకవర్గంలో మండలాల వారిగా వరి సాగు వివరాలివీ..

మండలం	సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
తొర్రూరు	1350
పెద్దవంగర	1150
కొడకండ్ల	1190
రాయపర్తి	2018
పాలకుర్తి	2029
దేవరుప్పుల	866

వరినాట్లకు అనుకూలం

వెంకన్న, తొర్రూరు మండల వ్యవసాయాధికారి

ప్రస్తుతం వరినాట్లు వేసుకోవడానికి అనుకూలం. తొర్రూరు మండలంలో చాలా మంది రైతులు వరి నాట్లు వేస్తున్నారు. వచ్చే నెల 15 వరకు వరినాట్లు పూర్తి చేసుకుంటే మంచిది. నాట్లు వేసేటప్పుడు సస్య రక్షణ చర్యలు చేపట్టాలి.

భూపాలపల్లి


గ్యాస్ సమాచారం

భూపాలపల్లి, న్యూస్‌టుడే: సింగరేణి సూపర్‌బజారులో గత నెల 30 లోపు నమోదు చేసుకున్న వారికి మంగళవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవా గ్యాస్ ఏజెన్సీలో గత నెల 31 లోపు నమోదు చేసుకున్న వారికి కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకుడు తెలిపారు.

తెరపై ఈనాడు

భూపాలపల్లి: ఊర్వశి- MCA మిడిల్ క్లాస్ అబ్బాయ్
ఆనంద్ - 2 కంట్రీస్
గణపురం: లక్ష్మి శ్రీనివాస - MCA మిడిల్ క్లాస్ అబ్బాయ్

ఆకాంక్ష...



శాయంపేట, న్యూస్‌టుడే: 2017వ సంవత్సరం అందరికీ ఎన్నో మధురస్మృతులను మిగిల్చింది. కొత్త ఆశలతో 2018లోకి అడుగిడారు. లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగితే జీవితంలో సాధించలేనిది ఏమీ ఉండదు. ప్రధానంగా యువత జీవితాన్ని ఉన్నత స్థానంలో నిలుపుకోవడంతో పాటు సమాజహితం కోసం పాటు పడితే ఆదర్శనీయంగా ఉంటుంది. తమ ప్రాంతంలోని ప్రజల కష్టాలను తీర్చేందుకు బాధ్యతతో కృషి చేసి ముందుకు సాగాలి. వ్యవసాయదారులు 2017లో పంటల దిగుబడి సగానికిపైగా పడిపోవడంతో నష్టపోవల్సి వచ్చింది. ఈ ఏడాది అయిన నూతన పద్ధతులను అవలంబించి సాగు చేసి ఆదాయం సముపార్జించుకోవాలి. స్వచ్ఛభారత్ స్ఫూర్తిగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలి. విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో లక్ష్యాలను సాధించే విధంగా కష్టపడి చదవాలి. ఈ ఏడాది మనమంతా చక్కగా ఆలోచించి సామాజిక బాధ్యతతో ముందుడుగు వేయాలి.

యువత ఆదర్శంగా నిలువాలి...



భూపాలపల్లి నియోజకవర్గంలో 2.50లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 18 నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగిన వారు సుమారు 60వేల మంది ఉంటారు. యువత తలచుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదు. సోషల్ మీడియాల్లో ఎక్కువ సమయం గడపకుండా... సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టిసారిస్తే పది మందికి ఉపయోగకరంగా ఉంటుంది. సాటి మనిషికి సాయం చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి భవిష్యత్తులో రాణించగలుగుతారని పెద్దలు అంటుంటారు. చదువు, క్రీడలతో పాటు రక్తదానం లాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగాలి. ఇతరులకు సాయం చేసినప్పుడు వారి పెదాల నుంచి వచ్చే చిరునవ్వు, దీవెనల ముందు అన్నీ దిగదుడుపే అని గుర్తించుకోవాలి.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలి...



ప్లాస్టిక్ మూలంగా అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భూపాలపల్లి పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు నగరపంచాయతీ, 'ఈనాడు' సంయుక్తంగా కదిలాయి. అవగాహన ర్యాలీ, సదస్సులు నిర్వహిస్తూ మార్పు కోసం అడుగులు మొదలు పెటాయి. ఎవరికి వారే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలి. సరకులను కాగితపు, వస్త్ర సంచులలో తీసుకెళ్లాలి. ప్రజాప్రతినిధులు సైతం ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

లక్ష్యం మరిచిపోవద్దు...



నియోజకవర్గంలో సుమారు 410 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉండగా, ఇంటర్, డిగ్రీ కళాశాలలు 13 వరకు ఉన్నాయి. వీటిల్లో సుమారు 25వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. మార్చిలో పది, ఇంటర్ పరీక్షలు, మే, జూన్‌లో డిగ్రీ పరీక్షలు జరగనున్న క్రమంలో విద్యార్థులు లక్ష్యాన్ని మరిచిపోకుండా చదివితే మంచి మార్కులు సాధించవచ్చు. సబ్జెక్టుల వారీగా టైంటేబుల్ సిద్ధం చేసుకొని ముందుకు సాగాలి. చదువుతో పాటు సేవా కార్యక్రమాలపై దృష్టిసారించాలి. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీలలో పాల్గొనడం వల్ల సమాజంపై అవగాహన పెరగడంతో పాటు ఉన్నత చదువులకు సర్టిఫికెట్లు దోహదపడతాయి. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస, వకృత్వ పోటీల్లో రాణించాలి.

పర్యావరణ రక్షణకు నడుం బిగిద్దాం...



చెట్ల నరికివేత వల్ల పర్యావరణం రోజురోజుకు క్షీణిస్తోంది. వేసవికాలంలో ఎండ తీవ్రతను తట్టుకునే పరిస్థితి లేకుండా పోతుంది. ఈ క్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి. ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిస్తోంది. భూపాలపల్లి నియోజకవర్గంలో కోటికి పైగా మొక్కలను నాటింది. వాటిని సంరక్షించాలి. అదేవిధంగా ప్రతిఒక్కరూ తమ పుట్టిన రోజు సందర్భగా ఇంటి పరిసరాల్లో మొక్కలను నాటి నీళ్లు పోసి కాపాడాలి. మనం విడుదల చేసే కార్బన్ డైయాక్సడ్‌ను మొక్క పీల్చుకుని ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది.

సాగులో రావాలి మార్పులు...

భూపాలపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సుమారు 65 వేల హెక్టార్లలో రైతులు వ్యవసాయం చేస్తున్నారు. పత్తి, వరి, మొక్కజొన్న, వరి, మిర్చి పంటలను పండిస్తున్నారు. గతేడాది తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గింది. దీనికి తోడు మూస ధోరణిలో వ్యవసాయం చేయడం వల్ల నష్టం వాటిల్లింది. పంట వేసే ముందు భూసార పరీక్షలు చేయించుకొని.. దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలి. ముఖ్యంగా పంటల మార్పిడి విధానాన్ని తప్పక పాటించాలి. ఆరుతడి పంటలైన కూరగాయాల సాగుపై దృష్టిపెట్టాలి. పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి.



బాధిత కుటుంబాలకు పరామర్శ

శాయంపేట, న్యూస్‌టుడే: కొప్పుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పిట్టల నర్సయ్య కుటుంబాన్ని సోమవారం తెరాస నేత గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. ఆర్థికసాయం అందజేశారు. మైలారం గ్రామంలో నాలికె చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఆర్థికసాయం చేశారు.

పింఛన్ కోసం వెళ్లి మృతి


రమణయ్య(పాత చిత్రం)

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన గంగుల రమణయ్య సోమవారం పింఛన్ తీసుకోవడానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందాడు. రమణయ్య గత కొంత కాలంగా అనారోగ్యంగా ఉంటున్నాడు. సోమవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయంలో పింఛన్ కోసం వెళ్లగా రద్దీ ఉండటంతో వేచి ఉన్నాడు. తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి రోడ్డు పక్కన ఉన్న మురుగుకాలువలో పడ్డాడు. స్థానికులు గమనించి బయటకు తీయగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.

కేలండర్ల ఆవిష్కరణ

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భారతీయ జీవిత సంస్థ (ఎల్ఐసీ)కు సంబంధించిన డైరీలు, కేలండర్లను జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గణపతి, వార్డు కౌన్సిలర్లు భాస్కర్, అనిల్, తెరాస అర్బన్ కమిటీ అధ్యక్షుడు సాంభమూర్తి, పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు ఈగ రవికిరణ్ తదితర తెరాస నాయకులు పాల్గొన్నారు.

రేపు చల్లగరిగెలో ప్రగతి నిద్ర

చిట్యాల, న్యూస్‌టుడే: ఈనెల 3న సభాపతి సిరికొండ మధుసూదనాచారి చల్లగరిగెలో ప్రగతి నిద్ర చేస్తారని తెరాస మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంభం రవీందర్‌రెడ్డి, ఆరెపెల్లి మల్లయ్య, ఏరుకొండ గణపతి తెలిపారు. ఇందుకోసం సోమవారం మండల కేంద్రంలో తెరాస ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

ఎస్ఎల్‌పీ పత్రాల అందజేత

కోల్‌బెల్ట్, న్యూస్‌టుడే: భూపాలపల్లి ఏరియాలో పని చేస్తున్న కార్మికులకు సర్వీసు లింకుడ్ ప్రమోషన్స్(ఎస్ఎల్‌పీ) పత్రాలను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం స్థానిక జీఎం కార్యాలయంలో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన జీఎం కొండయ్య పదోన్నతులు పొందిన కొంత మంది కార్మికులకు పత్రాలను అందించారు. ఏరియాలో మొత్తంగా 490 ఎస్ఎల్‌పీ పదోన్నతులు వచ్చినట్లు చెప్పారు. అనంతరం జీఎం కార్యాలయంలో జీఎం కొత్త సంవత్సరపు కేకును కోశారు. కార్యక్రమంలో పీఎం రాజేంద్రకుమార్, అధికారులు ప్రదీప్, మదార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఈ-పాస్ యంత్రాలతో ఎరువుల విక్రయాలు

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఈ పాస్ యంత్రాలతో ఎరువుల విక్రయాలను సోమవారం ఏవో మాధవి ప్రారంభించారు. సాయి ఫర్టిలైజర్ గోదాంలో రైతులకు ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకుని వచ్చి ఎరువులను కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఇవ్వరని తెలిపారు. దుకారణదారులు ఈ పాస్ యంత్రాల ద్వారా కాకుండా నేరుగా విక్రయాలు సాగిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


శాయంపేటలో విక్రయాలను ప్రారంభిస్తున్న ఏవో

అర్హులకే రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలి

మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకట రమణారెడ్డి

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్లు కొంత మంది తెరాస కార్యకర్తలకే మంజూరు చేస్తున్నారని, కలెక్టర్ ఇళ్ల మంజూరు పారదర్శికంగా చేపట్టాలని, అర్హులకే ఇళ్లు కేటాయించాలని మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లిలోని ఇందిరా భవన్‌లో పీసీసీ సభ్యుడు చల్లూరి సమ్మయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేయటం కాదు, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటిస్తే మేలు జరుగుతుందన్నారు. 24 గంటల విద్యుత్తు సరఫరాకు సరిపోయే విధంగా విద్యుత్తు కేంద్రాలను కాంగ్రెస్ హయాంలోనే నిర్మించినట్లు తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించటంలో అధికార పార్టీ నాయకులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే పంటకు గిట్టుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ మధుసూదనాచారి పల్లెల్లో ప్రగతి నిద్ర, మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో కూడా నిద్ర చేస్తున్నారని, ప్రగతి నిద్ర చేస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. పల్లె నిద్రలు చేయకుండా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గండ్ర జ్యోతి, వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ మల్లారెడ్డి, భూపాలపల్లి, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి, సాగర్, రాజేశ్వర్‌రావు, నాయకులు సమ్మయ్య, రవీందర్‌రెడ్డి, హరిబాబు, హరీష్‌రెడ్డి, దేవన్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి

నేడు మీట్ యువర్ జీఎం

గోదావరిఖని, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం సాయంత్రం ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి సమక్షంలో మీట్ యువర్ కార్యక్రమం నిర్వహించనున్నామని పర్సనల్ డీజీఎం హన్మంతరావు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నేరుగా జీఎంను కలిసి సమస్యలను విన్నవించుకునే అవకాశం ఉందని, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నూతన సంవత్సర వేడుకలు



పైలెట్‌కాలనీలో ముగ్గులు వేస్తున్న మహిళలు

కోల్‌బెల్ట్, న్యూస్‌టుడే: భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పైలెట్‌కాలనీ, మిలినీయం క్వార్టర్స్, టీ2 క్వార్టర్స్, బంగ్లాస్ ఏరియాల్లో సింగరేణియులు సంబరాలు చేసుకున్నారు. మహిళలు వారి ఇళ్ల ముందు రకరకాల ముగ్గులు వేసి రంగులు అద్దారు. రంగులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలనీల్లోని రహదారులన్నీ ముగ్గులతో ఆకట్టుకున్నాయి.

శాయంపేట: ఉదయం మహిళలు, యువతులు, చిన్నారులు తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేకులు కోశారు. ప్రధాన కూడలి వద్ద టపాసులు కాల్చారు.

భూపాలపల్లి, న్యూస్‌టుడే: భూపాలపల్లి పట్టణంలోని ఇందిరాభవన్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గండ్ర జ్యోతి కలిసి కేక్ కోశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కేలండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు హరీష్‌రెడ్డి, పూలమ్మ, పీసీసీ సభ్యుడు చల్లూరి సమ్మయ్య, కుమార్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, హరిబాబు, రాజిరెడ్డి, రమేష్, మల్లేష్‌గౌడ్, లక్ష్మారెడ్డి, దేవన్, సంపత్, వేణుగోపాల్‌రెడ్డి, నర్సింహరెడ్డి, శ్రీనివాస్, రేణుక, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లి పట్టణంలో సంబురాలు జరిగాయి. కార్మిక కాలనీల్లో మహిళలు ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసుకున్నారు. హన్‌మాన్‌నగర్‌కాలనీలో శిశుసంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ భారతమ్మ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు.

చిట్యాల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రాత్రి 12 గంటల వరకు ఆట పాటలతో యువకులు కేరింతలు కొట్టారు. యువకులు ఏర్పాటు చేసిన 2017కు వీడ్కోలు సమావేశానికి సీఐ, ఎస్సైలు ముఖ్య అతిథిలుగా హాజరై కేక్ కోశారు. కార్యక్రమంలో కోడెల భద్రయ్య, గోల్కొండ సురేష్, రాయిని శ్రీకాంత్, మేడిపెల్లి శ్రీనివాస్, ముసాపురి రవీందర్, రాగుల మహేందర్, నడిగోటి రాజు, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: రాజకీయ పార్టీల నేతలు, యువకులు ఘనంగా నిర్వహించారు. రాత్రి 12 గంటల తర్వాత కేకులు కోసి పంచుకున్నారు. సోమవారం ఉదయం మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు.



శాయంపేటలో..



చిట్యాలలో కేక్ తినిపిస్తూ..



భూపాలపల్లిలో జ్యోతికి కేకు తినిపిస్తున్న గండ్ర

గనులపై ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్ని గనులు, విభాగాల్లో కేకులు కోసి, సంబురాలు జరుపుకున్నారు. అధికారులు, కార్మికులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉద్యోగుల సమక్షంలో కేకు కోశారు. సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో సీఐలు కృష్ణ, మహేందర్, రమేశ్‌బాబు, ఎస్ఐ శ్రీనివాసరావు, సింగరేణి అధికారులు త్యాగరాజు, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అన్వేషణ విభాగంలో డీజీఎం విజయశంకర్‌రావు కేకు కోసి, అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. జీడీకే 7-ఎల్ఈపీ గనిపై ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఆర్జీ-2 జీఎం విజయ్‌బాబులు కేకు కోశారు. కార్మికులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ప్రాంతంలోని 8 భూగర్భ, నాలుగు ఉపరితల గనులపై నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

సేవాసమితిలో, ఓసీపీ-3 ప్రాజెక్టులో...

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: ఆర్జీ-2 డివిజన్‌లోని ఓసీపీ-3 ప్రాజెక్టులో సోమవారం నూతన సంవత్సర వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంధ్భంగా జీఎం విజయబాబు, పీవో రమేష్, డీజీఎం(ఆపరేషన్స్) బి. వెంకటయ్య, మేనేజర్(రక్షణ) ఎం.రాముడు సంయుక్తంగా కేకు కోసి, మిఠాయిలు పంచారు. అలాగే కాలనీలోని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వకీలుపల్లె గని ఆవరణలో వేడుకలు జరిపారు.

ఆర్జీ-2లో ..

యైటింక్లయిన్‌కాలనీ, న్యూస్‌టుడే: సింగరేణి ఆర్జీ-2 డివిజన్‌లో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జీఎం కార్యాలయం ఆవరణలో జీఎం విజయబాబు కేకు కోసి, ఉద్యోగులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గత సంవత్సరం జయాపజయాలను మననం చేసుకుంటూ ఈ ఏడాది విజయాల బాటలో నడిచేందుకు ఉద్యోగులు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. 2017 సంవత్సరంలో సింగరేణిలోనే ఆర్జీ-2 డివిజన్ ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, బొగ్గు రవాణాలో అగ్రస్థానంలో నిలిచిందని, ఇదే స్ఫూర్తితో 2018లో ఓసీపీ-3 ఉద్యోగులు నూతన ఒరవడి సృష్టించాలని పిలుపునిచ్చారు. ఉపరితల గనులకు దీటుగా డివిజన్‌లోని వకీలుపల్లె, జీడీకే-7ఎల్ఈపీ గని ఉద్యోగులు తమకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. ప్రధానంగా కార్మికుల ఆర్థిక, ఆరోగ్యాభివృద్ధి కోసం గృహిణులు ప్రత్యేక చొరవ చూపాలని, సకాలంలో కార్మికులు విధులకు హాజరయ్యేందుకు అనుకూల పరిస్థితులను కల్పించాలని కోరారు. ప్రతీ ఒక్క విభాగం అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయి ప్యాకెట్లను అందజేశారు. ఎస్‌వోటు జీఎం రవీందర్, డీజీఎం(పర్సనల్) ఎన్వీ.రావు, ఏరియా రక్షణాధికారి కె. నాగేశ్వర్‌రావు, ఏజెంట్ కరుణాకర్, డీజీఎం(సివిల్) రామకృష్ణ, ఐఈడీ చిరంజీవులు, ఫైనాన్స్ పద్మారావు, ఎస్టేట్స్ శ్రీనివాస్, ఆంజనేయులు, పీఎం అరవింద్‌రావు, డీవైపీఎం రాజేంద్రప్రసాద్ తదితరులున్నారు.

మండలాభివృద్ధికి కృషి

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

రేగొండ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో రేగొండ మండలానికి అదనపు నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గడిచిన మూడేళ్ల కంటే ఈ సంవత్సరం మండలాన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు ఉమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్‌ను కోసి కార్యకర్తలకు స్వయంగా తినిపించారు. కార్యక్రమంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు, నేతలు భిక్షపతి, బుచ్చిరెడ్డి, శ్రీధర్‌గౌడ్, తిరుపతిగౌడ్, రమేశ్‌గౌడ్, మనోహర్‌రావు, పరాశరాములు, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్,అయిలయ్య,తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న స్పీకర్

ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: మేదరమెట్ల, ముల్కలపల్లి గ్రామాలకు 40 చొప్పున రెండు పడక గదుల ఇళ్లు మంజూరయ్యాయి. ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలకు సోమవారం స్పీకర్ మధుసూదనాచారి శంకుస్థాపన చేశారు. సర్పంచులు సుదీర్, చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు, ఎంపీపి నల్లభీం విజయ లక్ష్మీ, రైతుకమిటీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ నరహరి బక్కిరెడ్డి, ఎంపిటీసి సభ్యురాలు లక్ష్మీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసి సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తిలో వెనుకంజ

కోల్‌బెల్ట్, న్యూస్‌టుడే: గత డిసెంబర్ మాసానికి భూపాలపల్లి ఏరియా కాకతీయ గనులు ఉత్పత్తిలో వెనుకంజలో ఉన్నాయి. కేవలం 64 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించాయి. 4.66 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ధేశించగా 3.16లక్షల టన్నుల బొగ్గును వెలికితీశాయి. మొదటి స్థానంలో కేటీకే ఉపరితలగని ఉండగా చివరి స్థానంలో కేటీకే యైటింక్లైయిన్ ఉంది. గనుల వారిగా ఉత్పత్తి వివరాలను పరిశీలిస్తే..

గని పేరు	లక్ష్యం(టన్నుల్లో)	సాధించిన ఉత్పత్తి(టన్నుల్లో)	శాతం
1	50,800	35,980	71
5	50,800	32,396	64
6	27,300	17,279	63
8	46,900	26,200	56
ఓసీపీ-1	1,70,400	1,88,161	110

108లో మహిళ ప్రసవం

కన్నాయిగూడెం, న్యూస్‌టుడే: పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళ ఆస్పత్రికి తీసుకువెళ్లే లోపే 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. ఈ ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జంబుల లక్ష్మిపార్వతి పురుటి నొప్పులు రావడంతో ఏటూరునాగారంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లడానికి 108కి కాల్ చేశారు. ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా ఏటూరు సమీపంలో అంబులెన్స్‌లో పాపకు జన్మనిచ్చింది.

భూగర్భ బొగ్గుగనుల్లో పెరిగిన ఉత్పత్తి

ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖని, న్యూస్‌టుడే: రామగుండం ప్రాంతలోని ఆర్జీ-1 భూగర్భ బొగ్గుగనుల్లో గతంలో కంటే ఐదు శాతం ఉత్పత్తి పెరిగిందని జీఎం విజయ్‌పాల్‌రెడ్డి వెల్లడించారు. భూగర్భ బొగ్గుగనుల్లో ఉత్పత్తి పెరగడం శుభ సూచకమన్నారు. ఉపరితల గనిలో 10 శాతం ఉత్పత్తి పెంచుకున్నామన్నారు. గతంలో కంటే ఉత్పత్తి పుంజుకుందని, రానున్న కాలంలో కూడా ఇదే విధంగా సహకారం అందించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్థానిక జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. డిసెంబరు నెలలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి చేశామని, బొగ్గు రవాణాలో 29 శాతం వృద్ధి సాధిచామని తెలిపారు. 20 శాతం ఉత్పాదకత పెరిగిందని, రానున్న కాలంలో ఇదే విధంగా బొగ్గు ఉత్పత్తి పెంచుకుని సంస్థను లాభాల బాటలో నడిపించాలన్నారు. ప్రమాదాల విషయానికి వస్తే కొంతవరకు రక్షణ చర్యలు పటిష్ఠంగానే చేపట్టినప్పటికీ ఇంకా మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రమాదాలను సాధ్యమైనంత మేరకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ఇటీవలనే క్యాంటీన్‌ల ఆధునికీకరణతో పాటు నాణ్యమైన అల్పాహారం వడ్డించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. కార్మికులు తమ వస్తువులను భద్రపరుచుకునేందుకు గనులపై నిల్వ డబ్బాలను ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలుస్తున్నామని చెప్పారు. ఆర్జీ-1 ప్రాంతంలో శతశాతం నివాస గృహాలు కల్పించామని, క్వార్టర్ల సమస్య ఈ ప్రాంతంలో లేదన్నారు. వచ్చే వేసవిలో తాగునీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా జీడీకే-5 గని ఉపరితల గని ఏర్పాటునకు అందరూ సహకరించాలని కోరారు. పరిసర గ్రామాల ప్రజలు పూర్తి సహకారం అందించాలని, దాని కోసం ప్రస్తుతం సింగరేణి కాలనీల నుంచి వస్తున్న మురుగు నీటి కాలువలను జీడీకే-2ఎ నుంచి మళ్లించి, జనగామ చెరువులోకి తీసుకెళ్తామన్నారు. అధికారులు త్యాగరాజు, హన్మంతరావు, నవీన్, మురళీకృష్ణ, సత్యనారాయణ, ప్రసాదరావు, విజయశంకర్‌రావు, వీరారెడ్డి, గంగాధర్ తదితరులున్నారు.

వర్ధన్నపేట

గ్యాస్ సరఫరా

భీమారం, న్యూస్‌టుడే: భీమారం ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో సోమవారం బుక్ చేసుకున్న వారికి 7లోగా సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0870-2564090 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

వృద్ధులకు అన్నదానం

చింతగట్టు (భీమారం), న్యూస్‌టుడే: హన్మకొండ మండలం పలివేల్పులలో లార్డ్స్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నూతన సంవత్సరం సందర్భంగా హసన్‌పర్తి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మధ్యాహ్నం అన్నదానం చేసినట్లు ఓదెలా రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 56వ డివిజన్ కార్పొరేటర్ నాగమల్ల ఝాన్సీ, దినేశ్, గిన్నారపు ప్రశాంత్, మేకల ఆనంద సిద్ధార్థ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను తీర్చరూ?



వరంగల్ మండలం పైడిపల్లిలో తాగునీటి సమస్య ప్రజలను వేధిస్తుంది. ప్రజలకు వరంగల్ కార్పొరేషన్ పంపిణీ చేసే వాటర్ ట్యాంకర్ల నీరే దిక్కైంది. పైడిపల్లి రిజర్వాయర్ ద్వారా తాగునీటిని నిత్యం సరఫరా చేసి గ్రామస్థుల దాహార్తి తీర్చాలని వరంగల్ కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు విన్నవించిన చర్యలు లేవు

- సుధాకర్, పైడిపల్లి

సమాధానం: తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాను. ప్రజల ఇబ్బందులను తొలగిస్తాను

- వీర భిక్షపతి, ఒకటో డివిజన్ కార్పొరేటర్

మీరూ స్పందించండి..!

భీమారం, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో వేర్వేరు ప్రాంతాల సమస్య చిత్రాలను పలువురు పాఠకులు వాట్సాప్ రూపంలో 'ఈనాడు'కు పంపించారు. వచ్చిన చిత్రాలను పరిశీలించి ఇక్కడ ప్రచురిస్తున్నాం. మీ ప్రాంతాల్లోనూ ఈ విధమైన సమస్యలతో బాధ పడుతున్నారా? సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదా? ఇంకెందుకు ఆలస్యం? వెంటనే స్పందించండి? సమస్యను తెలియజేసేలా తీసిన చిత్రాన్ని వాట్సాప్ ద్వారా ఈక్రింది నంబర్లకు పంపించండి. మీ పేరు, చిరునామా తప్పక రాయండి.

భీమారం : 99492 87150

మడికొండ: 98857 00583

హసన్‌పర్తి: 80083 48454

వామ్మో కుక్కలు?..



హసన్‌పర్తి మండలం భీమారంలోని పద్మావతినగర్ కాలనీలో వీధి కుక్కల సమస్య తీవ్రమైంది. కుక్కలు ఇళ్ల మందే గుంపులుగా తిరుగుతూ ప్రజలను నిత్యం భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఈ కుక్కల సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వరంగల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు

- ప్రవీణ్, భీమారం

సమాధానం: వీధి కుక్కల సమస్యపై చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుంది

జక్కుల వెంకటేశ్వర్లు, 57వ డివిజన్ కార్పొరేటర్

రాష్ట్ర కార్యదర్శిగా మహేందర్



ఐనవోలు, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని పంథినికి చెందిన బండి మహేందర్‌గౌడ్‌ను నియమిస్తున్నట్లు ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాలులా శ్రీనివాస్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ హక్కుల సాధనకు కృషి చేస్తానన్నారు.

ఎరువుల అమ్మకాలు ప్రారంభం

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువుల అమ్మకాల హసన్‌పర్తిలో సోమవారం ప్రారంభించారు. ఎంపీపీ కొండపాక సుకన్య ముఖ్య అతిథిగా హాజరై ఈ పాస్ యంత్రాల ద్వారా హసన్‌పర్తిలోని ఎరువుల దుకాణంలో రైతులకు ఎరువుల అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి బొమ్మెన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో రైతులకు ఈపాస్ యంత్రాల ఆధారంగానే ఎరువుల బస్తాలను ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు. ఎరువుల దుకాణాల్లో ఆధార్‌కార్డుతో ఎరువులను కొనుగోలు చేయవచ్చన్నారు. రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, అనంతసాగర్ సర్పంచి రత్నాకర్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు జక్కు రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



అమ్మకాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సుకన్య

పరుగో..పరుగు ?..



హసన్‌పర్తి మండలం భీమారంలో వీధి కుక్కలు ప్రజలను పరుగులు పెట్టిస్తున్నాయి. ఒంటరిగా వెళ్లే పాదచారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కుక్కలు బాబోయ్.. కుక్కలు అంటూ ప్రజలు మొరపెట్టుకుంటున్న వరంగల్ కార్పొరేషన్ అధికారులు స్పందించడం లేదు

- మోహన్, భీమారం

సమాధానం: వీధి కుక్కల సమస్యను వరంగల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాను. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుంది

- కాయిత సర్వోత్తంరెడ్డి, 55వ డివిజన్ కార్పొరేటర్

ఇది చెత్తకుండేనా?



వరంగల్ మండలం పైడిపల్లిలో పలు చోట్ల విరిగిన చెత్తకుండీలను ఏర్పాటు చేయడంతో అందులో చెత్తను వేయడం కష్టంగా ఉంది. ఒకవేళ అందులో చెత్తను వేసిన వరంగల్ కార్పొరేషన్ సానిటేషన్ సిబ్బంది చెత్తను తీసుకు వెళ్లడం లేదు. పగిలిపోయిన ఈ చెత్తకుండీలను తొలగించి వాటి స్థానంలో కొత్త చెత్త కుండీలను ఏర్పాటు చేసి ఆదుకోవాలని వరంగల్ కార్పొరేషన్ అధికారులను పలుమార్లు చెప్పిన చర్యలు లేవు

- వినయ్, పైడిపల్లి

సమాధానం: కొత్త చెత్తకుండీలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటాను

- వీర భిక్షపతి, ఒకటో డివిజన్ కార్పొరేటర్

స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుండాలి



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమేశ్

పైడిపల్లి (భీమారం), న్యూస్‌టుడే: స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ఎల్లప్పుడు ముందుండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేశ్ అన్నారు. ఒకటో డివిజన్ పరిధిలోని వరంగల్ మండలం పైడిపల్లిలో నియర్ అండ్ డియర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు సోమవారం మధ్యాహ్నం దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి రమేశ్ తన చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. అనంతరం ఈ సంస్థ రూపొందిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే నియర్ అండ్ డియర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీజర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియర్ అండ్ డియర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ఒకటో డివిజన్‌లోని పేదల కోసం ఉచితంగా స్వర్గరథాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంద (వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: దేశంలోనే ఉత్తమ పాఠశాలలుగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు నిలుస్తాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మండలంలోని ఇల్లందలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు కాస్మొటిక్ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇల్లంద కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు పదికి పది జీపీఏ సాధించి జిల్లాలోనే ప్రథమంగా నిలవాలని సూచించారు. ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంపత్‌రెడ్డి, సర్పంచి కుమారస్వామి, ఎంపీటీసీ సభ్యులు గొడిశాల శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయం ప్రారంభం

ఆరెపల్లి (భీమారం), న్యూస్‌టుడే: ఒకటో డివిజన్ పరిధిలోని వరంగల్ మండలం పైడిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పైడిపల్లి గృహ నిర్మాణ తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేశ్ సోమవారం ప్రారంభించారు. కార్పొరేటర్ వీర భిక్షపతి, తెరాస నాయకులు ఎల్లావుల లలితయాదవ్, నేరెళ్ల రాజు, ఎల్లావుల కుమార్ యాదవ్, ఇట్యాల హరికృష్ణ, విజయ్‌కుమార్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పరిశుభ్రత కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమేశ్

రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి

ఐనవోలు, న్యూస్‌టుడే: చదువులో రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయ విద్యార్థినులకు ఆరోగ్య పరిశుభ్రత కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు రూ. 100లతో సరకుల కొనుగోలుకు అందించేవారు, ప్రభుత్వం నేటి నుంచి రూ. 300 వెచ్చించి 15 రకాలతో కూడిన ఆరోగ్య పరిశుభ్రత కిట్లను, నూతన సంవత్సరం కానుకగా రోజువారి ఆహార విధానంలో నూతన మెనూను ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం 525 గురుకుల పాఠశాలను, 84 కస్తూర్బా పాఠశాలలను ప్రారంభోత్సవం చేసుకున్నామన్నారు. అనంతరం ఎంపీపీ రవీందర్‌రావు మాట్లాడుతూ రూ. 1.70 కోట్లతో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రమేశ్ సహకారంతో కస్తూర్బా పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కేకు కోసి విద్యార్థులకు పంచి పెట్టారు, పలువురు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించారు. జిల్లా బాలికల సంక్షేమ అధికారిణి రమాదేవి, ఎంఈవో సాయిబాబు, ప్రధానోపాధ్యాయులు కల్యాణి, మార్కెట్ ఛైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి, ఐనవోలు దేవాలయ ఛైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, తెరాస మండల అధ్యక్షుడు మునిగాల సమ్మయ్య నాయకలు చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట

క్యాలెండర్ ఆవిష్కరణ

గోపాలపూర్, న్యూస్‌టుడే : హన్మకొండలోని గోపాలపూర్‌లో సోమవారం తాపీ మేస్త్రీల కార్మికుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. క్యాలెండర్‌ను 46వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ ఆవిష్కరించారు. కార్పొరేటర్‌ను కార్మికులు సన్మానించారు.

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు



పలివేలులలో వృద్ధులకు కేకు తినిపిస్తున్న అనితారెడ్డి

కోమటిపల్లి (భీమారం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకలను అన్ని వర్గాల ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పలు గ్రామాల్లో కేకు కోసి యువకులు సంబురాలు చేశారు. హసన్‌పర్తి మండలంలోని భీమారం, చింతగట్టు, మునిపల్లి, ఎర్రగట్టుగుట్ట, పెగడపల్లి, వంగపహాడ్, బైరాన్‌పల్లి, సిద్ధాపూర్ తదితర గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకలు కన్పించాయి. పైడిపల్లి, వంగపహాడ్ గ్రామాల్లోని చర్చిల్లో జరిగిన వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేశ్ పాల్గొన్నారు. కోమటిపల్లిలోని సెయింట్ మేరి చర్చిలో నూతన సంవత్సరంను పురస్కరించుకుని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బాబుజోసఫ్, వీరస్వామి, ఆదం, కృష్ణబాలు, అనిత, సుమలత, సునిత తదితరులు పాల్గొన్నారు. పలివేల్పులలోని లార్డు వృద్ధాశ్రమంలో వృద్ధులు నూతన సంవత్సర వేడుకలు చేసుకున్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ అనితారెడ్డి, లార్డు సంస్థ నిరాహకులు నరేశ్ తదితరులు పాల్గొన్నారు. లార్డు వృద్ధాశ్రమంలో వాగ్దేవి కళాశాల అధ్యాపకుడు మాదారపు వేణుగోపాల్ కుటుంబ సభ్యులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

నాగారం, సూదన్‌పల్లి (హసన్‌పర్తి), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను హసన్‌పర్తి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. హసన్‌పర్తి, నాగారం, సూదన్‌పల్లి, జయగిరి, హసన్‌పర్తిలో ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో సభ్యులు పాల్గొని కేకును కోశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు చకిలం రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఫ్రెండ్స్ సొసైటీ తరపున ప్రభుత్వ పాఠశాల, కళాశాలలకు ఫ్యాన్లను అందజేశామన్నారు. సొసైటీ ప్రతినిధులు పావుశెట్టి శ్రీధర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, యాద రవీందర్, దీకొండ భిక్షపతి, ఆరెల్లి చేరాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసంలో..

ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే రమేశ్ నివాసంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కోసి ఎమ్మెల్యే రమేశ్‌కు తినిపించారు. హసన్‌పర్తి జడ్పీటీసీ సభ్యుడు కొత్తకొండ సుభాశ్‌గౌడ్, సర్పంచి బండా రత్నాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ 2018కి స్వాగతం పలుకుతూ స్నేహితులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను స్థానిక మండల పార్టీ తెరాస నాయకులు, తెరాస సర్పంచులు, ఎంపీటీసీలు కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు కలిసినవారిలో మండల పార్టీ అధ్యక్షుడు రథన్‌రావు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ జితేందర్‌రెడ్డి, డైరెక్టర్ యుగేందర్‌రావు తదితరులు ఉన్నారు.

మడికొండ, న్యూస్‌టుడే: కాజీపేట మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీలు, కుల సంఘాల ప్రతినిధులు, యూత్ అసోసియేషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేకులు కోసి ప్రజలకు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరం సరికొత్త ఆలోచనలతో యువత మంచి భవిష్యత్తుకు నాంది పలకాలని మడికొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆర్.సంతోష్ సూచించారు. కార్పొరేటర్ జోరిక రమేశ్, తొట్ల రాజు యాదవ్, లింగం మౌనికరెడ్డి, రైజింగ్ టెక్నో ఇండియన్ పాల్గొన్నారు.

తిమ్మాపురం (మామునూరు), న్యూస్‌టుడే: ఖిలావరంగల్ మండలం తిమ్మాపురంలోని జక్కలొద్ది గేత్సెమనీ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిపారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు నూతనంగా జన్మించాలని ప్రతి ఒక్కరూ ఇతరులపై ప్రేమ కలిగి జీవించాలని సందేశం ఇచ్చారు. కిరణ్‌కుమార్, రాజు, మస్తాన్, సారంగపాణి, చింటు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కేకును తినిపించుకుంటున్న ఫ్రెండ్స్ సొసైటీ ప్రతినిధులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు



హసన్‌పర్తి వేడుకల్లో పాల్గొన్న యువకులు

ఘనంగా పునీత ఆంథోని చర్చి వార్షికోత్సవం



వంగపహాడ్‌లోని పునీత ఆంథోని చర్చిలో కేక్ కోస్తున్న ప్రతినిధులు

వంగపహాడ్ (భీమారం), న్యూస్‌టుడే: నగర 58వ డివిజన్ పరిధిలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లోని పుణిత ఆంథోని చర్చి నాలుగో వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ అబ్దుల్ కలాం యూత్ డెవలప్‌మెంట్ సెంటరు ఆధ్వర్యంలో సోమవారం చర్చిలో కేకు కోసి వేడుకలను నిర్వహించుకున్నట్లు సంస్థ కోఆర్డినేటర్ జులూరి అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చర్చి ఫాదర్ సురేశ్‌రెడ్డి, చర్చి సంఘం పెద్దలు దోమ కోర్నేలు, దోమ మురళి, భాజపా డివిజన్ అధ్యక్షుడు పసుల దేవయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తెరాస నేతలు

పెగడపల్లి (భీమారం), న్యూస్‌టుడే: ఒకటో డివిజన్ పరిధిలోని వరంగల్ మండలం ఆరెపల్లికి చెందిన పలువురు తెరాస నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను సోమవారం హన్మకొండలోని ఆయన నివాపంలో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. తెరాస మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఉస్మాన్‌అలీ, నాయకులు షేక్ ఆదం, ఎండీ రబ్బానీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయరూ?



కుమ్మరి గూడెం తండాలో పని చేయని చేతిపంపు

కుమ్మరిగూడెంతండా (వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం తండాలో గత కొన్ని నెలలుగా చేతి పంపు పనిచేయడం లేదు. దీంతో తండాలోని ప్రజలు నీటికి ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. చేతి పంపు మరమ్మతులకు చేయక నెలలు గడుస్తున్నా పట్టించుకున్న వారే లేరని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం అధికారులకు, ప్రజాప్రతినిధులు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చేతి పంపుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కరాటే బెల్టులు ప్రదానం

జేపీఎన్‌రోడ్డు (మట్టెవాడ), న్యూస్‌టుడే: కిక్ పంచ్ మార్షల్ ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు కరాటే బెల్టులను ప్రదానం చేశారు. వరంగల్‌లోని జేపీఎన్‌రోడ్డు మహబూబియా పాఠశాల ప్రాంగణంలో వివిధ స్థాయిల్లో బెల్టులను విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థుల నమూనా ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరాటే శిక్షణ ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యటకులతో సందడిగా మారిన కోట



కళా తోరణాల నడుమ శిల్పాలను తిలకిస్తున్న సందర్శకులు

ఖిలావరంగల్, న్యూస్‌టుడే: ఖిలా వరంగల్ కోట ప్రాంతం ఆది, సోమవారాల్లో పర్యటకులతో సందడిగా మారింది. సోమవారం నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా పెద్దఎత్తున సందర్శకులు కోటకు తరలివచ్చారు. మధ్య కోట కళాతోరణాల నడుమ శిల్పాలను ఉత్సాహంగా తిలకించారు. ఏకశిల చిల్డ్రన్స్ పార్క్‌లో ఉత్సాహంగా గడిపారు. కుష్‌మహల్, స్వయంభూ దేవాలయం, రాతికోట, మట్టికోటలను సందర్శించారు. గుండు చెరువులో బోటు షికారు చేసి రోజంతా సందర్శకులు ఆనందంగా గడిపారు.

సిద్ధేశ్వరుడికి అలంకరణ

న్యూశాయంపేట, న్యూస్‌టుడే: హన్మకొండలోని సిద్ధేశ్వర దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం సిద్ధేశ్వరున్ని మిఠాయిలతో అలంకరించామని ఆలయ అర్చకుడు సిద్ధేశుని సురేష్ తెలిపారు. లడ్డు బొందు, 11 రకాల మిఠాయిలతో అలంకరణ చేపట్టారు. ఆలయ అర్చకులు రవికుమార్, మధుకుమార్‌లు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మడికొండ మెట్టుగుట్టపై సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఛైర్మన్ అల్లం శ్రీనివాస్‌రావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి.నర్సింహరావు స్వయం భూలింగానికి అభిషేకాలు నిర్వహించారు. కొత్త సంవత్సరం మెట్టుగుట్ట పర్యాటకులతో మరింతగా ప్రాచుర్యం పొంది భక్తులతో కలకాలం విలసిల్లాలని కోరినట్లు ఛైర్మన్ తెలిపారు. ఇంకా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మడికొండ పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో క్షేత్రానికి విచ్చేసి పూజలు చేశారు. అలాగే క్షేత్రంపై ఉన్న శ్రీసీతారామచంద్రస్వామికి సైతం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నూతన సంవత్సర పూజలు

ఇల్లంద (వర్ధన్నపేట రూరల్), న్యూస్‌టుడే: వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం తొలి రోజు సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

చింతగట్టు (భీమారం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన హసన్‌పర్తి మండలం భీమారం ఎర్రగట్టుగుట్ట క్రాస్ రోడ్డులో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. . ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎర్రగట్టుగుట్ట క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వచ్చిన టాటా ఏస్ ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతడి తల పగిలి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు, బందోబస్తులో ఉన్న పోలీసుల సహాయంతో అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన ఆ యువకుడి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ విషయంపై కేయూసీ పోలీసులను వివరణ కోరగా ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

అనాథ విద్యార్థులకు చేయూతనివ్వాలి

పరిమళకాలనీ (గోపాలపూర్), న్యూస్‌టుడే : తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ విద్యార్థులకు చేయూతనిచ్చి వారి బతుకులకు భరోసా కల్పించాలని వరంగల్ ప్రాంత 303 వాకర్స్ అసోసియేషన్ రాష్ట్ర గవర్నర్ జె.గోపాల్‌రెడ్డి దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కోరారు. సోమవారం హన్మకొండలోని పరిమళకాలనీలోగల ఒయాసిస్ అనాథ ఆశ్రమంలో వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేయూ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని విద్యార్థులతో కేక్ కోసి వేడుకలు ప్రారంభించారు. విద్యార్థులకు పండ్లు, కేక్‌లు, బ్రెడ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి తడక కుమారస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.